తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
19 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 99
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## జమిలి ఎన్నికలకు
# కేంద్ర కేబినేట్ ఓకే

### రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం
### రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

న్యూఢిల్లీ,
దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి -మిగతా 2 లో




## చిన్న, మధ్య తరహా
# పరిశ్రమలకు ఊతం



ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం

- మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సిఎం రేవంత్

హైదరాబాద్,
కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ -మిగతా 2 లో

# నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి



### అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్,
అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా -మిగతా 2 లో



## రెండోరోజూ కొనసాగిన నిమజ్జనం

- మరుసటి రోజు నిమజ్జనం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు
- సజావుగా పూర్తి చేశామన్న సిపి సివి ఆనంద్

హైదరాబాద్,
గణేశ్ నిమజ్జన కార్యక్రమం నగరంలో బుధవారం కూడా కొనసాగడం పోలీసులకు పరీక్ష పెట్టింది. ఎంతో పక్కాగా వ్యూహం రచించినా బుధవారం కూడా కొనసాగడంతో పోలీసులు ఇబ్బంది పడ్డారు. గణేశ్ నిమజ్జనం త్వరగా పూర్తిచేసేందుకు 25వేల మంది సిబ్బంది నిర్విరామంగా కృషి చేశారని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. రెండు షిఫ్టుల్లో పనిచేశారని చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పరిస్థితి మరింత మెరుగ్గా ఉందని తెలిపారు. బుధవారం ఉదయం 5 గంటలకి గణేశ్ శోభాయాత్ర చివరి భాగం ఎంజే మార్కెట్ వరకు చేరుకుందన్నారు. -మిగతా 2 లో



## మరోమారు కోవిడ్ పంజా

### కొత్త వేరియంట్ గుర్తింపు

న్యూఢిల్లీ,
కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కలవర పెట్టిందో అందరికి తెలిసిందే. ఆ తరవాత ఇప్పుడు మంకీపాక్స్ కూడా కలవర పెడుతోంది. ఈ క్రమంలో కోవడి కొత్త వేరియంట్ -మిగతా 2 లో

# కౌంటర్ -ఎన్‌కౌంటర్




- బీఆర్ఎస్‌కు దీటుగా కాంగ్రెస్ వ్యూహం
- వారానికి రెండుసార్లు అందుబాటులో మంత్రులు
- సందడిగా మారనున్న గాంధీభవన్
- విజ్ఞప్తులు స్వీకరించనున్న అమాత్యులు



హైదరాబాద్
కాంగ్రెస్ సర్కారుపై ఒంటికాలిపై లేస్తున్న బీఆర్ఎస్‌కు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల నేతల -మిగతా 2 లో

## ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్య

### జమిలి ఎన్నికలపై ప్రధాని మోడీ వ్యాఖ్య



న్యూఢిల్లీ,
జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపడంతో -మిగతా 2 లో



## కాశ్మీర్‌లో ప్రశాంతంగా పోలింగ్

### 59శాతం పోలింగ్ నమోదు

శ్రీనగర్,
జమ్మూకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 59శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల ముఖ్య కమిషనర్ పీకే పోలె వెల్లడించారు. కిశ్త్‌వాడ్‌లో అత్యధికంగా 77శాతం, పుల్వామాలో -మిగతా 2 లో

# ప్రతి ఒక్కరికీ విజన్ డాక్యుమెంట్ ఉండాలి



- నియోజకవర్గాల వారీగా తయారు చేసుకోవాలి
- గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అందించింది
- జీతాలు ఇచ్చేందుకు కూడా పైసా లేకుండా చేసింది
- రూ.10లక్షల కోట్ల అప్పు.. రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు
- చంద్రబాబు దార్శనిక నేత అన్న పవన్ కళ్యాణ్
- ఆయన పక్కనుండి పనిచేయడం అదృష్టమని వ్యాఖ్య

అమరావతి,
రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల అప్పు.. రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసింది, కేంద్రం నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు. ఎంపీలు, -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

(మొదటి తరువాయి)

శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి.చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్టీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం.

# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

(మొదటి తరువాయి)

ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

# రెండోరోజూ కొనసాగిన నిమజ్జనం

(మొదటి తరువాయి)

కొన్ని వాహనాలు మాత్రమే అప్రోచ్ రోడ్లలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 11 రోజుల్లో లక్ష విగ్రహాలు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనమైనట్లు చెప్పారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని విభాగాల అధికారులకు అభినందనలు తెలిపారు. 8-9 గంటల మధ్య దాదాపు రోడ్లన్నీ సాధారణ ట్రాఫిక్ వెళ్లేందుకు వీలుగా అందుబాటులోకి వస్తాయని ఆశించినట్లు సీపీ చెప్పారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం ఒకరోజు సెలవు ఇస్తోందని.. కానీ కొందరు శోభాయత్రలను సెలవు రోజు అర్ధరాత్రి, తెల్లవారుజామున నిమజ్జనాలు చేస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల నిమజ్జనం మరుసటిరోజు సాయంత్రం వరకు జరుగుతోందన్నారు. దీనివల్ల నిమజ్జనం ఆలస్యం అవడంతో పాటు... సామాన్య జనాలకు కూడా ఇబ్బంది అవుతోందన్నారు. వచ్చే ఏడాది నుంచి అయినా ఈ పద్ధతి మానుకోవాలని కోరారు. 11వ రోజే నిమజ్జనం పూర్తి చేసేలా తరలిరావాలని కోరుతున్నట్లు సీవీ ఆనంద్ పేర్కొన్నారు. లక్ష విగ్రహాలు హుసేన్ సాగర్ లో నిమజ్జనం అయ్యాయి అని అంచనా వేస్తున్నామన్నారు. బందోబస్తు పరంగా పూర్తి స్థాయిలో ఉందని.. ట్రాఫిక్ విడుదల చేస్తున్నామని చెప్పారు. గత ఏడాది కన్నా ముందే ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చామని.. దాదాపుగా అన్ని ఫ్లై ఓవర్లు వదిలేశామన్నారు. ప్రణాళిక ప్రకారం ఖైరతాబాద్ గణపతి ఉదయం 6:30 గంటలకు మొదలయి మధ్యాహ్నం 1:30 గంటలకు నిమజ్జనం పూర్తి అయ్యిందని.. ఇందుకు సహకరించిన ఉత్సవ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. తమ టీం లా అండ్ ఆర్డర్ అధికారులు చాలా బాగా కృషి చేశారన్నారు. సౌత్ వెస్ట్‌లో కొన్ని మండపాల నిర్వాహకులు ఇంకా ముందుకు రాలేదని... వారు అర్థం చేసుకోవాలన్నారు. నిన్న సెలవు ప్రకటించి నిమజ్జనం చేసుకున్నామని.. కానీ కొందరు ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. పోలీసులకు, జీహెచ్ఎంసీ అధికారులకు సహకరించాలని కోరారు. హుస్సేన్ సాగర్‌లో 5500 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని.. ఇవన్నీ రికార్డులో ఉన్నాయన్నారు.

# కౌంటర్ -ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

కౌంటర్లకు, అధికార పక్షం ఎన్‌కౌంటర్లు విసరనుంది. అడపాదడపా కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తున్నప్పటికీ డోస్ సరిపోవడం లేదని భావిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే గులాబీ నేతలు కాంగ్రెస్‌పై విమర్శల స్వరం పెంచుతున్నారు. అసెంబ్లీ వేదికగా ఆ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర ట్వీట్లతో రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. తమ ప్రభుత్వంలో ఇలా చేశామంటూ బీఆర్ఎస్ నేతలు%ఔ%అధికారంలో ఉండి బీఆర్ఎస్ ప్రజలకు ఏమీ చేయలేదంటూ గులాబీ నేతలపై సీఎం, మంత్రులు ఎదురుదాడి చేస్తున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అదే స్థాయిలో ప్రతిదాడి చేస్తున్నారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా రాష్ట్ర సర్కారుపై విమర్శల బాణం ఎక్కు పెట్టింది. లేనిది, ఉన్నట్టు, ఉన్నది లేనట్టు ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలకు తెరదించాలని కాంగ్రెస్ భావిస్తున్నది. తొమ్మిది నెలలుగా కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ విమర్శలను పట్టించుకోని కాంగ్రెస్%ఔ%బీజేపీ, బీఆర్ఎస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు సిద్ధమవుతున్నది. విమర్శలకు ప్రతి విమర్శల ద్వారా సమాధానం చెప్పేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నది. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టిన రోజే అందుకు శ్రీకారం చుట్టారు. ఆయా ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న లోపాలను ఎత్తిచూపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు ఆయా శాఖ మంత్రులతో దీటుగా సమాధానం చెప్పించేందుకు నూతన టీపీసీసీ అధ్యక్షులు వ్యూహరచన చేసినట్టు తెలిసింది. ముల్లును ముల్లుతోనే తీయాలన్న ఉద్దేశంలో బీఆర్ఎస్ మాజీ మంత్రులకు తాజా మంత్రులను ప్రయోగిస్తున్నారు. అందుకనుగుణంగా వారానికి రెండుసార్లు మంత్రులు గాంధీభవన్‌కు రావాలని పార్టీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్‌కు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద సవాల్ కానున్నాయి. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి.

## నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

(మొదటి తరువాయి)

అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు పిటిషనర్‌ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు గత నెల తాత్కాలికంగా బ్రేక్‌పడింది. ఆగస్టు 11లోగా పార్టీ ఆఫీస్ కూల్చివేయాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు డెడ్‌లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులు అవుతున్నా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై అధికారుల నుంచి ఎలాంటి కదలిక లేదు. పార్టీ ఆఫీస్?ను టచ్?చేస్తే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్?రెడ్డి సైతం హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పార్టీ ఆఫీస్ వివాదం పెద్ద రాజకీయ దుమారం రేపింది. పార్టీ బిల్డింగ్‌కు మున్సిపల్‌పర్మిషన్ లేదని, దాన్ని కూల్చేయాలని డీటీసీపీ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అధికారులు కూడా టెన్షన్ పడ్డారు. చివరకు బీఆర్ఎస్ నాయకత్వం హైకోర్టును ఆశ్రయించింది. రెగ్యులరైజేషన్ పర్మిషన్ లేనందున దీనికి ప్రత్యామ్నాయం మార్గం చూపాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ ముసాక్ అహ్మద్ అప్పట్లో?తెలిపారు. దీంతో అప్పటికి పార్టీ ఆఫీస్ కూల్చివేత ఆగిపోయింది

## మరోమారు కోవిడ్ పంజా

(మొదటి తరువాయి)

మళ్లీ విజృంభిస్తోందన్న వార్త భయపెడుతోంది. కొవిడ్-19కు సంబంధించిన కొత్త వేరియంట్ ఎక్స్ఈసీ రూపంలో ఇప్పటికే యూరప్‌లో అంటు వ్యాధిలా విస్తరిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఈ ఎక్స్ఈసీ వేరియంట్‌ను తొలి సారి యూరప్‌లో గుర్తించారని తెలిపారు. అనంతరం ఈ వేరియంట్ యూకే, యూఎస్, డెన్మార్క్‌తోపాటు ఇతర దేశాలకు సైతం విస్తరించిందని పేర్కొన్నారు. ఇది రెండు ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ నుంచి ఎక్స్ఈసీ హైబ్రిడ్ రకంగా అవిర్భవించిందని వివరించారు. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో దీనిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ లేదా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. తద్వారా ఆసుపత్రిలో చేరడం కానీ, అనారోగ్యం బారిన పడడం కాని ఉండదని చెప్పారు. ఇప్పటికే 27 దేశాల నుంచి 500 శాంపిల్స్ సేకరించగా.. ఆ నమూనాల్లో ఎక్స్ఈసీ వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించారు. డెన్మార్క్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్‌లలో ఈ ఎక్స్ఈసీ బలంగా పెరుగుతుందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం, గొంతు మంట, దగ్గు, వాసన తెలియక పోవడం, ఆకలి లేకపోవడం, ఒంటి నొప్పులు ద్వారా కొత్త రకం కోవిడ్ ఎక్స్ఈసీ లక్షణాలను గుర్తించ వచ్చన్నారు.

## కాశ్మీర్‌లో ప్రశాంతంగా పోలింగ్

(మొదటి తరువాయి)

అత్యల్పంగా 46శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అన్ని చోట్లా ఓటింగ్ పక్రియ ప్రశాంతంగా జరిగిందన్న ఆయన.. ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా.. తొలి దశలో 24 స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 24 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 23లక్షల మంది ఓటర్లు 219 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సెప్టెంబరు 25 రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్య

(మొదటి తరువాయి)

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కమిటీ సిఫార్సులను ఆమోదించింది. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ'ఎక్స్' వేదికగా స్పందించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తిమంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చే కీలక ముందడుగుగా పేర్కొన్నారు. ఉన్నతస్థాయి కమిటీకి నాయకత్వం వహించినందుకు, నివేదిక రూపకల్పనలో భాగంగా అన్ని వర్గాలతో విస్తృత చర్చలు జరిపినందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అభినందనలు తెలిపారు. 'ఒక దేశం- ఒకే ఎన్నికలు' విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల పక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమని కమిటీ తన నివేదికలో పేర్కొంది. పదేపదే ఎన్నికల వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని.. దీంతో ఉత్పత్తిలో అంతరాయం కలుగుతోందని వెల్లడించింది.

## ప్రతి ఒక్కరికీ విజన్ డాక్యుమెంట్ ఉండాలి

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్లు రూపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ధికారంలోకి వచ్చినప్పుడు ఖజానాలో ఎక్కడా డబ్బులు లేవు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. అయినా ధైర్యంతో ముందు కెళ్తున్నాం. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తున్నాం. కేంద్ర సహకారం లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదు. కేంద్ర సహాయం వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తికి ఆక్సిజన్ లాంటిది. మూడు పార్టీల సమష్టి కృషితోనే ఇంతటి ఘన విజయం సాధించాం. నా జీవితంలో ఎన్నడూ చూడని విజయమిది. 151 సీట్లు ఉన్నాయని విర్రవీగిన వారు.. 11 సీట్లకే పరిమితమయ్యారు అదే ప్రజాస్వామ్యం అని చంద్రబాబు అన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికుడు.. అను నిత్యం తనను ఆశ్చర్యపరుస్తూనే ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. వందరోజుల్లో చాలా హామీలు నెరవేర్చాం. పింఛన్ పెంచేందుకు ఖజానాలో డబ్బులు లేవు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పింఛన్లు పెంచాం. సంక్షేమంలో తిరుగులేని చరిత్ర సృష్టించాం. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సరైన సమయానికి వచ్చేవి కావు. నిర్జీవమవుతున్న పంచాయతీలకు సీఎం రూ.1,452 కోట్లు ఇచ్చారు. వైకాపా సర్పంచ్‌లు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు ఇస్తాం. అన్న క్యాంటీన్ల వల్ల పేదలు, కార్మికులకు లాభం జరుగుతుంది. గత ప్రభుత్వానికి అన్న క్యాంటీన్లను ఎలా మూసివేయాలని పించింది? ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసి పేదల భూములను రక్షించిన సీఎంకు కృతజ్ఞతలు.

# రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

**-అమ్మవారికి జల బిందెలతో అభిషేకం**
**-రంగ రంగ వైభవంగా అమ్మవారి కళ్యాణోత్సవం**
**-కల్లుగీత కార్మిక సహకార సంఘం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం అర్బన్ పరిధిలోని బల్లేపల్లి (పాండురంగాపురం) కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం కమిటీ నేతృత్వంలో మహోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత కొంతకాలంగా ఇక్కడ విగ్రహాలను ప్రతిష్ఠించాలని కల్లుగీత కార్మిక సంఘం నిర్ణయం మేరకు అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కమిటీ ఏర్పడి ఎల్లమ్మ తల్లికి గుడిని నిర్మించారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా బోడపట్ల నాగేశ్వరరావు, చిర్రా రాంబాబు, కోశాధికారి బత్తిని ఉపేందర్, గౌరవాధ్యక్షులు తీగల వెంకటేశ్వర్లు, పోతగాని వెంకన్న, అనంతు వెంకటాద్రి, కట్టెకోల వెంకన్న, ఆర్థిక సహకారం అందించిన బత్తిన వెంకన్న, కమిటీ సభ్యులు జిల్లెల్ల నవీన్, వీరన్న, పోలంపల్లి వెంకన్న, మాచర్ల మహేందర్ ల నేతృత్వంలో అహర్నిశలు శ్రమించి ఈ నిర్మాణంలో ఏర్పడ్డ ఎన్నో అడ్డంకులను అధిగమించి అమ్మవారి కార్యక్రమాన్ని తలపెట్టి గౌడ కులస్తులు భక్తులు ఏకతాటిపై ముందుకు కదిలారు. ఈ కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మామిడి ఆకుల తోరణాలు కట్టారు. పుట్ట బంగారం తెచ్చారు. బుధవారం ఉదయం పూజారి అంజయ్య నేతృత్వంలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి ఒక జలబిందెతో మహిళలు జలబిందెలతో అమ్మవారి గుడి వద్దకు వచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాలకు జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి పోతురాజుల విగ్రహాలను నవధాన్యాలు, నవరత్నాలతో ప్రతిష్టించారు. ఆ తర్వాత మహిళా భక్తులు బోనాలు తెచ్చి పటం వేశారు. అనంతరం అమ్మవారికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ ఏర్పాటు చేశారు. బల్లేపల్లి పాండురంగాపురం పరిసర ప్రాంతాల భక్తులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్ లు హాజరై అమ్మవారి సేవలో తరించారు.



## మీడియా అకాడమీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రిపోర్టర్ జగన్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ను సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్ మరియు కేసముద్రం ప్రజా పక్షం రిపోర్టర్ మారెపాక జగన్ లు హైదరాబాదులోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి తో వివిధ రకాల జర్నలిస్టుల,రిపోర్టర్ల సమస్యల గూర్చి అలాగే అక్రిడేషన్,హెల్త్ కార్డులు మరియు ఇండ్ల స్థలాలు కేటాయింపులపై సమస్యల గురించి వారితో చర్చించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల జిల్లా పరిధిలో పనిచేస్తూ ఉండే రిపోర్టర్లు మరియు జర్నలిస్టుల సాధకబాదకాల ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారికి విన్నపించడం జరిగింది. అర్హులైన జర్నలిస్టుల మరియు రిపోర్టర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేస్తామని,వారికి ఉన్న సమస్యలలు,ఇబ్బందులను,గుర్తు చేయగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు తీరేలా చూస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ

**-మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి**





**కేసముద్రం ప్రతినిధి,తరంగాలు**
కేసముద్రం మండలం దన్నసరి గ్రామంలోని శ్రీ శివ పుత్ర యూత్ అసోసియేషన్ రేకుల తండా లో గణనాధుని ఏకాదశ ఉత్సవాలు ముగించుకొని ఆ గణనాధుని నిమజ్జనం సందర్భంగా కమిటీ సభ్యులకు మరియు తండాలోని ప్రతి ఒక యువకులకు ఒకే రంగు లాల్చీ ధరించేలా బుధవారం రేకుల తండా లోని ప్రతి ఇంటిలోని యువకులకు లాల్చీ ఇప్పించిన ధాత మరియు పులిహోర దాత దన్న సరి గ్రామ మాజి సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి - రవీందర్ రెడ్డి, 15616/- రూపాయలు ఇవ్వడం జరిగింది. వారికి శ్రీ శివ పుత్ర యూత్ అసోసియేషన్ తరుపున వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ గణనాధుని ఆసిస్సులు వారిపై ఎల్లా వేళల ఉండాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరుకుంటున్నామని తెలిపారు.

# ఘనంగా రాజ వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-బాల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం కోరుకోండపల్లి గ్రామంలో బుధవారం బాలగణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాజ వర్ధన్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ వర్ధన్ రెడ్డి సేవలు గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాసు, మాట్లాడుతూ...బడుగు బలహీనర్గాలకు, ఎస్సీ ఎస్టీ వార్గాలకు రాజకీయంగా చైతన్య పరచి మన గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మెగ్య తండాకు బిటి రోడ్డు,గ్రామంలో మంచినీటి భావి,నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గ్రామాలలో ఎందరికో ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నారని అలాగే మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల లో ప్రజలకు అందుబాటులో ఉండి ఈ ప్రాంతంలో రాజకీయంగా చైతన్యము తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. ఈ రొజు ఈ ప్రాంతంలో అన్నివర్గాల బు వారికిరాజకీయంగా ప్రత్య పరంగాఎందరినో వృద్ధిలోకి తీసుకొచ్చారని అలాంటి గొప్ప నాయకుడి జన్మదిన వేడుక జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఈ వేడుకలలో తుమ్మ సంపత్, తుమ్మ వంశి క్రిష్ణ, మంగి మణికంఠ, కన్యబోయిన కౌశిక్, రాములు, కొమురయ్య, కిమ్, పాము సంపత్, వేముల తరుణ్, అఖిల్ దాసరి రాజశేఖర్, మేడి దిలీప్, శివాజీ, సామనపల్లి అఖిల్, సోహెల్,, అఖిల్, యాకూబ్, శీను తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెక్ అందజేసిన సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్ రాజు,





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
అర్పణపల్లి గ్రామంలో గత 3సంవత్సరాల క్రితం కల్పగురి రవి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ యందు 18470 రూపాయలతో పాలసీ తీసుకోవడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం దురదృష్టవశాత్తూ మరణించడం జరిగింది,ఆయన చేసిన పాలసీకి గాను 242000/- రూపాయల చెక్కును మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య కేసముద్రం ఎస్ఐ మురలీధర్ రాజ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజిఎం అట్ల సురేష్ ,వరంగల్ డివిజనల్ మేనేజర్ వినయ్ ,భూపాలపల్లి మేనేజర్ సంతోష్, మహబూబాబాద్ మేనేజర్ శరత్ యూనిట్ మేనేజర్ రాజబోయిన సాయికుమార్, డివో లు దస్రూనాయక్, గ్రామ మాజీ సర్పంచ్ గంధసిరి స్వరూప,సోమన్న గంధసిరి లావణ్య, అల్లి రమేష్, శాగంటి రాములు, కామగోని సంతోష్ , అర్పణ పల్లి గ్రామ ప్రజలు మోడం రాజు, హరిణి, జానిబేగం, శోభ సైదులు, రాజు, హరికృష్ణ,పాల్గొనడం జరిగింది...

## జర్నలిస్టు సమ్మయ్య సేవలు చిరస్మరణీయం

**-టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**
**-సమ్మయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జర్నలిస్టు అబ్బుగోని సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని, జర్నలిస్టుల సంక్షేమ కోసం తన వంతు బాధ్యతగా పని చేశారని,సమ్మయ్య చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టిజెఎఫ్)ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బు గోని సమ్మయ్య(48)అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. ఖమ్మం ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంటి వద్ద జరిగిన పెద్దకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు వార్త రీజినల్ మేనేజర్ జె.వెంకటరత్నం సూచన మేరకు ఖమ్మం వార్త బ్యూరో ఆకుతోట ఆదినారాయణ సారథ్యం లో పలువురు జర్నలిస్టులు కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించి సమ్మయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్,వార్త ప్రత్యేక ప్రతినిధి మోహినిద్దీన్,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,జర్నలిస్టులు టీఎస్ చక్రవర్తి,కొర కొప్పుల రాంబాబు,పిన్ని సత్యనారాయణ,కమతం శ్రీను, సాయిరాం,జీవన్ రెడ్డి,పులి శ్రీను,దిశ ఉపేందర్,మూర్తి, మురళి,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకోని వరద బాధితులు

**-వరదల్లో తడిసి ముద్దయిన పెద్దతండ కేబీఆర్ నగర్**
**-డిప్యూటీ తాహశీల్దార్ కు వినతిపత్రం అందించిన వరద బాధితులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం 15 రోజుల క్రితం వరదకు అతలాకుతలమైన విషయం తెలిసిందే, రూరల్ మండల పరిధిలోని పెద్ద తండా గ్రామపంచాయతీ కేబిఆర్ నగర్ 2 లో నివాస ఉంటున్న పేదల ఇల్లు ఈనెల వచ్చిన మున్నేరు వరదలో తమ ఇళ్లన్నీ తడిసి మునిగిపోయినయని,ప్రభుత్వ అధికారులు సర్వేలో తమ ఇంటికి వచ్చి పేర్లు నమోదు చేసుకున్నారనీ,కానీ ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం 16,500 తమకు అందలేదని, లిస్టులో తమ పేర్లు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి గుగులోత్ రాజ్ కుమార్, సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తాహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. కేబిఆర్ నగర్ 2 లో వరదలతో అన్ని కోల్పోయిన కొందరికి సాయం చేయడం అందరికీ విస్మరించడం సరైంది కాదని, వెంటనే వరద బాధితులైన మాకు ప్రభుత్వం నుంచి పరిహారం అందించాలని వరద బాధితులు కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

# చెరువులు, కుంటలు,నాళాలపై అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి.





-వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలు మొత్తం పేద ప్రజలే.
-నష్టపోయిన ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు నష్ట పరిహారం అందించాలి..
-ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
-బుర్ర ఉపేంద్ర సాహు
-బి.ఎస్.పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి....

**తరంగాలు/ఖమ్మం ప్రతినిధి:**
ఖమ్మం పట్టణంలో చెరువులు, కుంటలు, నాళాలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం పట్టణం, అంబేద్కర్ చౌరస్తాలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన నిరసన ప్రదర్శన కార్యక్రమంలో ఉపేంద్ర సాహు హాజరై మాట్లాడుతూ ఖమ్మం పట్టణ పరిసర ప్రాంతాలైన లకారం చెరువు, దంసలాపురం చెరువు, ఖానాపురం చెరువు, కుంటలు, నాళాలు, అలుగులపై అక్రమంగా గత బి.ఆర్ఎస్ పార్టీ నేతలు, మరియు అధికార కాంగ్రెస్ పార్టీ నేతల అండదండలతో భూ కబ్జాదారులు యదేచ్ఛగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని అన్నారు. చెరువులతోపాటు పట్టణంలోని నాళాలపై కూడా అక్రమ నిర్మాణాలు చేయడం వల్ల తీవ్రమైన వర్షాలు కురిసినప్పుడు పట్టణంలో నీళ్లు బయటకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మున్నేరు వరదలతో దానవాయిగూడెం కాలనీ, కరుణగిరి, సాయి కృష్ణ నగర్, వెంకటేశ్వర నగర్, బొక్కల గడ్డ, మోతి నగర్ కాలనీలు, బస్తీలలోకి వరద రావడంతో ఆ ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని, ఇండ్లు ఖాళీ చేశారని అన్నారు. వరదలలో ఇండ్లతో పాటు సమస్తం కోల్పోయి, కట్టుబట్టలతో రోడ్డునపడితే ముఖ్యమంత్రి పర్యటించి కంటితుడుపు చర్యగా కేవలం 16,500 రూపాయలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలు మొత్తం పేద ప్రజలే కాబట్టి కుటుంబానికి 2,00,000(రెండు లక్షలు) రూపాయల నష్ట పరిహారంతో పాటు ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని చెరువు అలుగులని ఆక్రమించి ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల బిల్డింగ్ నిర్మాణం చేపట్టడంతో కవిరాజు నగర్ ముంపుకి గురైందని అన్నారు. వైరా రోడ్ మొత్తం చెరువుని తలపించేలా నీటితో నిండిందన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు హైదరాబాద్ లో హైడ్రా తరహాలో ఖమ్మం లో చెరువులు, కుంటలు, నాలాలపై ఉన్న ఆక్రమణలని తొలగించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. లేని పక్షంలో అక్రమ నిర్మాణాలను తొలగించేంత వరకు బహుజన్ సమాజ్ పార్టీ ఎంతటి పోరాటాలకైనా సిద్ధపడుతుందని అన్నారు. నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్ కి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఎం. పుల్లయ్య, అయితగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపోగు విజయ్, జిల్లా కార్యదర్శులు బి. ఉపేందర్, దారెల్లి రమేష్, ఆదూరి కోటయ్య, మహిళా నాయకురాలు గంజాయి కుమారి, యూ. నవీన్, డి. రాజశేఖర్, ఆర్. రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన పెనుకుల రాజు. కూతురు రిత్విక ఇటీవల ప్రమాదశత్తు వెడి నీరు పడి మృత్యువుతో పోరాడి మృతి చెందింది ఇట్టి విషయం తెలుసుకున్న నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ వరంగల్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ సౌరం అభిలాష్ బుధవారం వారి నివాసానికి వెళ్లి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేశారు చిన్న వయసులోనే మృతి చెందడం కుటుంబానికి ఎంతో బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు,సౌరం చిన్నయ్య, సౌరం మాణిక్యం,ఇల్లందుల లాజర్,సౌరం ప్రభాకర్,సౌరం అభిషేకం,జన్ను విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భూమి అమ్మకానికి ???





**తరంగాలు/తొర్రూర్ ....**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందినటువంటి ఎర్రమరెడ్డి లవకుశ రెడ్డి తల్లిదండ్రులైన ఎర్రమరెడ్డి రామచంద్రారెడ్డి, నర్సమ్మల జ్ఞాపకార్థం కోసం సర్వేనెంబర్ 446 లో గల13 ఎకరాల 20 గుంటల మురిపిరాల శివారులో గల భూమిని ట్రస్టు నిర్మాణం కోసం రాసి ఇచ్చినారు. ఆ భూమిలో నిర్మాణం మొదలుపెట్టి పిల్లర్స్ కట్టి మధ్యలో ఆపేసి ఇప్పుడు ఆ భూమి అమ్మకానికి పెట్టినారు అని తెలిసి గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి అమ్మడానికి మేము ఒప్పుకోము ఇది మా ఊరికి సంబంధించిన భూమి మా ఊరి అభివృద్ధిలో భాగంగా ఉపయోగించుకుంటాము వేరే వాళ్లకు అమ్మడానికి మేము ఒప్పుకోము అని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు. చిన్న జీయర్ స్వామి గుడి కడుతున్నారని తెలిసి కిష్టాపురం గ్రామంలోని యువకులు దాదాపు 35 మంది విజయవాడకు వెళ్లి జీయర్ స్వామి ఆశ్రమంలో తమ సొంత డబ్బులతో ట్రైనింగ్ తీసుకుని వచ్చారు వారికి ఆశ్రమ నిర్మాణం జరగకపోవడంతో సేవ చేసే భాగ్యం కోల్పోయామని వారు అంతా వేరే పనులలో చేరి జీవనం కొనసాగిస్తున్నారు మా పిల్లలు విజయవాడలో ట్రైనింగ్ తీసుకున్న ఉపయోగం లేక పోయిందని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులంతా వాపోయారు. ఒకవేళ వారు అమ్మకానికి సిద్ధపడితే సంబంధిత అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు.

## మోడల్ స్కూల్ లో స్వచ్ఛత పై అవగాహనా సదస్సు



**తరంగాలు/పర్వతగిరి:**
బుధవారం రోజు ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ లో విద్యార్థులకు స్వచ్ఛత పైన అవగాహన కల్పించి మానవహారం నిర్వహించారు. అలాగే విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం రోజు వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్,ఎంపీవో పాక శ్రీనివాస్,ఎంఎన్ఓ లింగారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ఏపిఓ సుశీల్ కుమార్, ఎస్బియం కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సహాయ స్ఫూర్తి ప్రశంసనీయం

-సమత సూపర్ జేమ్స్ స్కూల్ పిల్లలు వరద బాధితులకు 35 వేల రూపాయల విరాళాలు
-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-చిన్నవయసు నుండే పిల్లలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
చిన్నతనం నుంచి ఇతరులకు సహాయం చేయాలనే మంచి హృదయంతో ఖమ్మం వరద బాధితుల కోసం చిన్నారులు చూపించిన సహాయ స్ఫూర్తి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు.వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో కొణిజెర్లకు చెందిన సమతా సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు సేకరించిన 35 వేల రూపాయల విరాళాన్ని చెక్ రూపంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించిన విద్యార్థుల సహృదయాలను ప్రశంసించారు.వరద బాధితులకు మనం అందించే సహాయం డబ్బు,వస్తువు రూపంలో వారికి సహాయ పడటమే కాకుండా విపత్కర సమయంలో సమాజంలోని ప్రజలంతా కలిసి మనకు సహాయం చేస్తున్నారనే ఆత్మస్థైర్యం బాధితుల్లో పెరుగుతుందని,వరద బాధితుల సహాయార్థంపై స్కూల్ విద్యార్థులు ఆలోచించడం మంచి విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. చిన్నతనం నుంచే సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ, పిల్లలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినందించారు.ఇతరులకు సహాయం చేయాలనే ఉద్దేశం చిన్నప్పటి నుంచే పిల్లలలో మనం నాటాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొణతం ఉమాశంకర్, ఉపాధ్యాయులు కంచేటి స్రవంతి, నంజాల సాయి, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకున్న యూనియన్ సభ్యులు

-డ్రైవర్ కుటుంబానికి 100 కేజీల బియ్యం అందచేత



**తరంగాలు/పర్వతగిరి:**
ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన గుంటూరు పల్లి (సోమారం )గ్రామ నివాసి తాటికాయల బాబు(గుడ్ల బాబు)ఆటో డ్రైవర్ కుటుంబానికి పరామర్శించి ఆటో యూనియన్ తరపున 100-కేజీల బియ్యాన్ని అందజేసిన యూనియన్ అధ్యక్షులు దేవరాజ్,మనతో కలిసి ఇన్ని రోజులు ఆటో నడిపి కుటుంబాన్ని పోషించున్న బాబు ఈ రోజు మనతో లేకపోవడం బాధాకరం.వారి కుటుంబాన్ని ఆ దేవుడు మనో నిబ్బరం ప్రసాదించాలని బాబు ఆత్మకు శాంతి కలగాని కోరుకుంటున్నాము అని గత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ సభ్యులు గొల్లపెల్లి వెంకన్న,రాపాక రమేష్,కత్తి శ్రీనివాస్,ఎండీ అన్వర్,ఎస్ కే బాబూమియా, జంగిలి అశోక్,ఎండీ సోని అహ్మద్,ఎస్ కే అక్బర్ పాషా, ఎండీ నజీర్,నర్మేట్ట రవి,ఎండీ కరీం తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

-సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సత్తుపల్లి,పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి ఆకస్మిక తనిఖీ చేశారు.పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులను కలుసుకొని ఆసుపత్రి ఇన్ పేషంట్స్, ఔట్ పేషంట్స్ వివరాలు,ఆసుపత్రి రికార్డ్స్,పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ తో పాటు గ్రామ,మండల,జిల్లా కేంద్రాల్లో ప్రజలకు వైద్య చికిత్స కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందుకుగాను వైద్యులు,ఆరోగ్య సిబ్బంది అందరు ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వైద్యం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో కల్లూరు,పెనుబల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, ప్రభాకర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి
-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
-ఎంజీఎం ఆసుపత్రి హెచ్ఓడీలతో సమీక్షించిన కలెక్టర్





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోగులకు మెరుగైన వైద్యం అందించుటకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత విభాగాల హెచ్ఓడీలతో కలెక్టర్ కులంకషంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రికి ప్రతిరోజు సుమారు 2000 మంది అవుట్ పేషెంట్ వస్తున్న దృష్ట్యా ఓపి యూనిట్ను వయోవృద్ధుల వార్డుకు మార్చాలని, వయోవృద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పిఎంఎస్ఎస్ వై కు మార్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రస్తుతమున్న ఓపి వార్డును నవీకరించి రోగులు, అటెండెంట్స్ ల విశ్రాంతి కొరకు ఏర్పాటు చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ఓపి లో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సూపరింటెండెంట్ మురళి, ఆర్ ఎం ఓ లు శ్రీనివాస్, మురళి, శేషు, రేడియాలజీ బయో కెమిస్ట్రీ,పాథాలజీ, రేడియో థెరపీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలి

-ఎస్ఐ రాజ్ కుమార్





**పినపాక/తరంగాలు** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. పినపాక మండలం జానంపేట గ్రామంలో రెండవ రోజు జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం అక్కడ జరుగుతున్న క్రీడలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారన్నారు.యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ,క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యానికి పాటుపడాలన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పేరం వెంకటేశ్వర్లు,అత్తె లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ చీఫ్ ను కలిసిన బొనగాని యాదగిరి గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులై ఓరుగల్లు నగరానికి విచ్చేసిన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగొని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బయ్యాగోని కుమారస్వామి గౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి గుల్లపల్లి సురేందర్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపికైన జాఫర్గడ్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు.



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :** ఈనెల 11 వ తారీకున జనగామ జిల్లా ధర్మకంచ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి.ఈ పోటీలలో జఫర్గడ్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎస్ స్పందన 1000 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి,ఏం లావణ్య 400 మీటర్లు పరుగు పందెంలో మొదటి బహుమతి సాధించారు.ఈ సందర్భంగా ఈ విద్యార్థులు ఇద్దరూ ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఆదర్శ పాఠశాల జాఫర్గడ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీకాంత్, పీఈటీలు బి రాజు, ఏ శ్రీనాథ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలి

-పినపాక ఎంపీడీవో రామకృష్ణ



**పినపాక/తరంగాలు** గ్రామ పంచాయతీల పరిధిలో మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. బుధవారం ఆయన పినపాక మండలం లో పలు గ్రామ పంచాయతీలలో ఏపీవో పర్యటించి అక్కడ నర్సరీలను పరిశీలించారు. మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలన్నారు. ప్రతి పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఔషధ మొక్కలతో పాటు కూరగాయలు పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.

# డెంగ్యూ నియంత్రణ చర్యలు చేపట్టాలి...

-డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ వరంగల్ నగరంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుల గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు ఆరోగ్య పరమైన సూచనలు చేశారు.నగరంలోని 12వ డివిజన్లోని కీర్తి నగర్ టెలిఫోన్ కాలనీ మరియు 15వ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ స్నేహ నగర్ పరిధిలో నమోదైన డెంగ్యూ కేసుల ప్రాంతాలను వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తో కలిసి వారు చేపడుతున్న యాంటీ లార్వల్ ఆపరేషన్, పైరిత్రం స్ప్రే కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో కీటక జనత వ్యాధులు నమోదవుతున్నందు వైద్య సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సహకారంతో డెంగ్యూ వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టాలని,వ్యాధి నమోదైన ప్రాంతాలలో విరివిగా వైద్య శిబిరాలు నిర్వహించాలని, వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సాయంకాలం మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని,వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ బయాలజీస్ట్ మాధవరెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్లు సదానందం, మధుకర్, వైద్య సిబ్బంది కోర్నేల్, ఏఎన్ఎంలు,ఆశాలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక సాధారణ పౌరుడు తలచుకుంటే సాధించలేనిదంటూ అంటూ ఏమీ లేదు.

-సహకార సంఘం చెన్నారావుపేట తనిఖీ డేటు ఖరారు...




**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-** రాష్ట్ర సహకార సంఘం జిల్లా కలెక్టర్,జిల్లా సహకార సంఘం ,నుండి తేదీ ఖరారుఒక సాధారణ సామాన్య వ్యక్తి తలుసుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ అన్నది నిజం చేసినా కాట కుమారస్వామి,వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన. కాట కుమారస్వామి, సహకార సంఘంపై తనిఖీకి సమాచార హక్కు చట్టం నుండి రాష్ట్ర సహకార సంఘం, జిల్లా కలెక్టర్, జిల్లా సహకార సంఘాలను, కోరారు, అందుకు వారు తనిఖీకి డేట్ :25/09/2024, ఆదేశాలను అందజేశారు తేదీ 18/9/2024 నాడు డిస్టిక్ కోపరేటివ్ ఆఫీస్ తనిఖీ తేదీ సహకార సంఘం చెన్నారావుపేట తనిఖీ తేదీ 25/9/2024 నాడు తనిఖీ తేదీ నిర్వహించడం, ఫైల్స్ తనిఖీ బుక్స్ అంశాలు 1)రాష్ట్ర రైతు రుణమాఫీ డబ్బులు ఎంత వచ్చాయి వాటి తాలూకా బిల్లు తనిఖీలు ఉండవలసిందిగా' కోరడమైనది.2 )రైతులకు రుణాలు ఇవ్వడం మరియు రైతులకు కేటాయించారు రుణాల జాబితా తనిఖీ భాగంలో ఉండవలసిన ఫైల్స్. 3 )శీతల గిడ్డంగుల కోసం మీరు తీసుకున్న స్థలాలు కేటాయించిన నిధులు పూర్తి తనిఖీ భాగంలో. 4)సహకార సంఘాల నుండి వాహనాలు ఇచ్చిన జాబితా దానికి సమయంలో ఉంచగలరు.5) మీ కార్యాలంపై ఆడిట్ అధికారులు చేసిన ఫైల్స్ అన్ని తనిఖీ సమయంలో .6 )ఆరవ అంశం10 సంవత్సరాల రైతుల వాటర్ తన నిధుల గురించి పై స్థానిక లో ఉంచగలరు.7 )రైతుల నుండి వడ్లు మొక్కజొన్నలు కొన్ననాటి నుండి ఆదాయ వనరుల గురించి కేటాయించిన ఆదాయం వివరాలు ప్రభుత్వ కార్యాలయంలో 17 అంశాల ఫైల్స్ బుక్కులు తనిఖీలు మీ కార్యాలయం ప్రభుత్వ సబ్సిడీ మరియు రైతు రుణమాఫీ యొక్క లావాదేవా నిధుల గురించి తెలపగలరు అని తనిఖీలు అంశాలు కోరిన కాటా కుమారస్వామి ఒక సామాన్యుడు బ్రహ్మాత్సవం సమాచార హక్కు చట్టం అని మరోసారి అవగాహనగా ప్రజలకు తెలియజేస్తూ, ఈ సందర్భంగా అంబేద్కర్ ని గుర్తు చేసుకోవడం జరిగింది...

## తెరవాల్సిన సమయం కంటే ముందే తీసిన వైన్స్

-చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కుర్, ఆత్మకూరు(ఎం) మండలంలోని వైన్ షాపులు బుధవారం రోజు వినాయక నిమజ్జనం జరుగుతున్న సందర్భంలో సాయంత్రం 6గంటలకు తెరువాల్సిన వైన్ షాపులు 4గంటలకె తెరిచిన వైన్స్ షాపులు. చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు. విస్తూ పోతున్న జనాలు.తెరిచేదే ఆలస్యం వైన్స్ ల ముందు మందుబాబులు.

## హట్టహసంగా ముదిరాజ్ గణేష్ నిమజ్జన కార్యక్రమం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన విగ్రహ దాత,మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య దంపతులు...





**తరంగాలు ప్రతినిధి వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన గణనాధుడి నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం అట్టహసంగా ప్రారంభించారు.ముందుగా విగ్రహ దాత,మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య తండ్రి లక్ష్మీ నర్సు జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఉత్సవ మూర్తిని వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కుల పెద్దల సమక్షంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భారీ ఊరేగింపుతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు,కులస్తులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు సైద్ధాంతిక ఉద్యమం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు..

**-వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో పర్యటించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు..**









**వరంగల్ టౌన్ తరంగాలు**

విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం వరంగల్ జిల్లా కి విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని భద్రకాళి అమ్మవారి ఆలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ చే వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం నగరంలోని పలు వ్యాపారవేత్తలు, వైద్యులు, సంఘ పెద్దలు, పలు ప్రముఖులను కలిసి సభ్యత్వ నమోదం చేపించారు. 34వ, 35వ డివిజన్ శివనగర్, 36వ డివిజన్ చింతల్ ప్రాంతాల్లో మరియు 18వ డివిజన్ లేబర్ కాలనిలో పలువురిని కలిసి బీజేపీ సభ్యత్వ నమోదలు చెపించారు.అనంతరం ఎస్ ఎస్ కె సమాజ్ మట్టవాడలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారతదేశం, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సిక్కులను ఊచకోత కోసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడింది, ఆ పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులే మేము కాదని, రేవంత్ రెడ్డితో పోతే కుక్క తోక పట్టి గోదావరి ఏగినట్టు అవుతుందని, రాజకీయాలకు రావాలంటే కొత్త యువత భయపడుతున్నారని కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడు అన్నట్టు ఉంది కౌశిక్ రెడ్డి వ్యవహారం అని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో బండి సంజయ్, నాపై వరంగల్ జిల్లాలో దాడి గురించి కేటీఆర్ అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అలాగే సభ్యత్వ నమోదు గురించి మాట్లాడుతూ గణాంకాలు, అంకెలు కాదని పూర్తి స్థాయి సైద్ధాంతిక ఉద్యమం అని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. సభ్యత్వం అంటే పార్టీ సభ్యుల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని కాదు, దేశాన్ని బలోపేతం చేయడం కూడా అని అభివర్ణించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవిత్ర కార్యంగా భావించాలని, వేడుకగా మార్చాలని అన్నారు. బిజెపి కార్యకర్తల మనోభావాలు దేశభక్తితో ప్రేరణ పొందాయని, భరతమాత సంక్షేమం కోసం, 140 కోట్ల మంది దేశ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధమై ఉన్నామని అన్నారు. కొత్త వారిని సభ్యులుగా చేర్చుకొని వారికి ఉపకారం చేశామనే భావన కలిగించకూడదని, దేశ ప్రయోజనాల కోసం వారు ముందుకు రావడం మనకు గర్వకారణం అన్న భావన కలిగించాలని సూచించారు.

## వరంగల్ నగరానికి విచ్చేసిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ..

**-భారీ గజమాలతో సత్కరించిన మాజీ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మహమ్మద్ అయూబ్..౦12**



**వరంగల్ టౌన్ తరంగాలు**

వరంగల్ నగరానికి విచ్చేసిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికినారు వచ్చిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మొట్టమొదటిసారి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర మాజీ కార్యదర్శి మహమ్మద్ అయూబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నవీన్ రాజు మహేష్ కుమార్ గౌడ్ కి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కి గజమాలతో ఘనంగా స్వాగతం పలికినారు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం బీసీ నాయకుడు అన్న మహేష్ కుమార్ గౌడ్ ని గుర్తించినందుకు కాంగ్రెస్ పార్టీ మల్లికార్జున్ ఖర్గే కి సోనియా గాంధీ కి రాహుల్ గాంధీ కి, రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ కాంగ్రెస్ రాష్ట్ర మంత్రివర్గానికి సీనియర్ నాయకులు అందరికీ వరంగల్ తూర్పు నియోజకవర్గం పక్షాన ధన్యవాదాలు తెలిపినారు ఈ స్వాగత కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం చెందిన డివిజన్ అధ్యక్షులు కార్పొరేటర్లు నాయకులు అందరూ పాల్గొన్నారు

## పాత పట్టణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణంలోని వినాయకుడి వద్ద నిర్వహించిన అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పాత పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ.అన్న ప్రసాద వితరణ దాతలు జన్నాయికోడే పూజిత - యుగంధర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన గణేష్ ఉత్సవ కమిటీ.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు,ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఇట్టి సహకారానికి సహకరించిన యాదగిరిగుట్ట కొండపైకి నడుచు ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, అధ్యక్షులు గుండు సాయిలు గౌడ్, బాకీ మొగులయ్య,గడ్డమీద దేవేందర్ గౌడ్, గుండు సంతోష్ గౌడ్, కంసాని శ్రీహరి, తుమ్మల ఇస్తారి, గోర్క నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామంలో వివిధ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాములు నాయక్.





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఎంపీడీఓ జె రాములు నాయక్ మధ్యాహ్న భోజనం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో నర్సరీని సందర్శించి వనమహోత్సవం టార్గెట్ ను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తన సొంత డబ్బులతో విద్యార్థులకు క్రీడా దుస్తులను కొనుగోలు చేసి వాటిని ఎంపీడీఓ రాములు నాయక్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు పంపిణీ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, విజయ్ కుమార్ రెడ్డి,త్యాగరాజా చారి,షేమిమ్, శమీనా బేగం, వెంకట్ నర్సయ్య, శేఖర్, విజయ, పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట పాఠశాల విద్యార్థులకు అతిథి భోజనం..



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గఢ్:**

మండలంకేంద్రం లోని తిమ్మంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇదే పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా పని చేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది ఇదే మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మంగు జయప్రకాశ్ పాఠశాలలోని 120 మంది విద్యార్థిని విద్యార్థులకు చికెన్ తో అతిథి భోజనం అందించారు.ఇదే సందర్భంలో తిమ్మంపేట ఉన్నత పాఠశాల నుండి వివిధ క్యాడర్ల పదోన్నతులు పొందిన మంగు జయప్రకాశ్, కొండ రవి, పొరిక మంజుల,సిరికొండ సునితదేవి మరియు బదిలీ పొందిన శ్రీరామోజు శ్రీనివాస్ రావు, పసునూరి కవిత,శశికళ కలిసి పాఠశాల విద్యార్థులకు రూ.18వేల విలువైన స్పోర్ట్స్ మెటీరియల్,వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షరోన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అతిథి భోజనం,స్పోర్ట్స్ మెటీరియల్, వాటర్ బాటిళ్లు అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ రవి,పసునూరి కవిత,పొరిక మంజుల,సిరికొండ సునీత దేవి,శశికళ, అయిత కృష్ణమోహన్, అంకేశ్వరపు హరిప్రసాద్,చిలువేరు వెంకటేశ్వర్లు,జ్యోతి,, మాల్యా,మధుకర్, వాణి, మాధవి లత, సరోజ, లక్ష్మీప్రసన్న, శిరీష,ఉదయశ్రీ, జహీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో సుమన్



**తరంగాలు /జఫర్గడ్ :**

మండల కేంద్రంలోని కూనూర్, రఘునాథ పల్లె గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో సుమన్ సందర్శించారు.ఈ సందర్బంగా కూనూరు గ్రామంలో అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అదేవిదంగా స్వచ్ఛత హి సేవ లో భాగంగా రఘునాథ పల్లె లో విద్యార్థులచే మానవ హారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ, వ్యక్తిగత, ఇంటి పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ , పంచాయతి కార్యదర్శి , ఫీల్డ్ అసిస్టెంట్ , అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గ్రామ పంచాయతి సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు హెచ్ ఏం , టీచర్లు, పంచాయతి కార్యదర్షి , ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్ లు, ఆయా లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ ఇటుకల ఉద్యమం.

**-ఎకో బ్రిక్స్ తయారీ తో పర్యావరణాన్ని కాపాడుకుందాం**

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**



**పినపాక/తరంగాలు**

ప్లాస్టిక్ కాలుష్యం అనేది మన సమాజాన్ని పీడిస్తున్న అత్యంత హానికరమైన కాలుష్య రకాల్లో ఒకటని ప్లాస్టిక్‌లను సరిగ్గా పారవేయకపోవడం దానిని మరింత తీవ్రతరం చేస్తోందని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఏకో బ్రిక్స్ తయారీని పరిశీలించి ఎకో బ్రిక్స్ ఉపయోగాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వ్యర్థ ప్లాస్టిక్ బాటిల్లను ఉపయోగించి దానిలో ప్లాస్టిక్ వ్యర్థాలను కూర్చుతూ ఎకో బ్రిక్స్ తయారు చేస్తున్నట్లుగా తెలిపారు.వీటిని బిల్డింగ్ బ్లాక్‌లు, నిర్మాణాలకు ఉపయోగించవచ్చన్నారు. తద్వారా సీసాలు చెత్తాచెదారం నుండి తగ్గుతాయని ఈ కార్యక్రమంలో భాగంగా జానంపేట గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికుల సహాయంతో 100 బాటిళ్లలో ప్లాస్టిక్ వ్యర్థాలను నింపారన్నారు. గ్రామంలోని దాదాపు 30 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను పర్యావరణ ఇటుకలను రూపొందించడానికి అన్ని గ్రామ పంచాయతీలలో ఎక్కువ బ్రిక్స్ తయారు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు రహీం, జైపాల్ రెడ్డి, ఆదినారాయణ, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ రీ ఓపెన్ చేసిన బీజేపీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో గత 30రోజుల నుండి ఆర్వో వాటర్ ఫిల్టర్ పాడైనది. గ్రామంలోని ప్రజలు మంచినీళ్ల కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని తుక్కాపురం బిజెపి గ్రామ శాఖ వారు మరియు తుక్కాపురం తాజామాజీ సర్పంచ్ రాజు బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళిన సందర్భంగా వారు వెంటనే స్పందించి సుమారు 50,000/-ల రూపాయల సామాగ్రిని సమకూర్చి గ్రామ ప్రజలకు అందుబాటులో వాటర్ ప్లాంట్ ను రీ ఓపెన్ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ దయ్యాల రాజు,పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, మరుపాక అంజయ్య, మేడబోయిన నరేష్ , కొల్లుజు రాజు, మల్లయ్య, బిక్షపతి, మల్లెల వెంకన్న, గిరిబాబు,యాటసాయి, గడ్డం సాయి, మహేష్,శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆలేరుఎం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మధర్ డైరీ ఛైర్మన్ గుడిపాటి మధుసుధన్ రెడ్డి




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు సిద్ధులు కుమారుడు అభిరామ్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న మరియు మధర్ డైరీ ఛైర్మెన్ గుడిపాటి మధు సూదన్ రెడ్డి ముఖ్య అతిదులుగా హాజరై చిన్నారి అభిరామ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనవాత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్,మల్లాపూర్ మాజీ ఎంపీటీసీ కర్రే వీరయ్య,వేల్పు పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కూరెళ్ళ రాజాలు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయలు గుగులోతు దూప్ సింగ్ నాయక్, జెరిపోతుల నరేందర్,గుండ అంజ నేయులు దాన బోయిన నరేష్ తదితరులు ఉన్నారు.

## గాంధీ నగర్ గణపతికి పూజలు చేసిన బిజెపి మండల అధ్యక్షుడు జీ కాశీనాథ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గాంధీనగర్ లో వినాయక కమిటీ ఆధ్వర్యంలో పూజ నిర్వహించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ కుటుంబ సభ్యులు. వారు మాట్లాడుతూ జిల్లా మండల ప్రజలు వర్షాలు కురిసి పాడిపంటలుతో వర్ధిల్లాలి అని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సారంగం భౌతిక దేహానికి నివాళులర్పించిన...

-పిఎసిఎస్ చైర్మన్ మారం రాము....

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**



నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువనాయకులు తొగరు సారంగం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము బిఆర్ఎస్ నాయకులతో కలిసి సారంగం భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈదునూరి వెంకటేశ్వర్లు, సోసైటి డైరెక్టర్ కొయ్యాడ వెంకన్న, తోగారు వెంకన్న, గై సంపత్, చింతల అశోక్, మదాటి అయిలయ్య, చిరబోయిన యాకంబ్రం, గజ్జెల సంతోష్, దోమల అనిల్, చింతల యాకయ్య,బొడ్డుపల్లి రాజు,ఈదునూరి శ్రీనాథ్, వడ్డూరి సంపత్,తదితరులు పాల్గొన్నారు..

## టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఘన స్వాగతం

-పలికిన టిపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** వరంగల్ జిల్లా పర్యటనకు వెళ్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ లను భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డు న్యూ వివేర హెూటల్ దగ్గర పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా టిపిసిసి అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మొదటిసారిగా పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించి మెమొంటో బహుకరించడం జరిగింది. ఈసందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సరైన సముచిత స్థానాలు కల్పిస్తామని రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం నాయకులు అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తూ ముఖ్యంగా గ్రామ స్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో మున్సిపల్ కార్పోరేషన్ లల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల వరకు పెంచడం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం వంటింటి ఇంటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందించడం రానున్న నెలలో రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లును ఐదు లక్షల రూపాయలతో కట్టించడం జరుగుతుంది. ఇంకా అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఇట్టి పథకాలను ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ పట్టణ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ దర్గాయి హరిప్రసాద్ మంగ ప్రవీణ్ ఏడుమేకల మహేష్ పల్లర యాదగిరి సామల రవీందర్ ఆంజనేయ స్వామి ఉపేందర్ నాకోటి రాము హరీష్ మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓం సాయి రైస్ మిల్లు పై చర్యలకు కలెక్టర్ కు వినతి పత్రం

-మిల్లు నుండి వచ్చే వ్యర్థాలతో పంట నష్టం జరుగుతుందని రైతు ఆవేదన
-అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు లేవంటు దుఃఖమయం
-మిల్లును సీజ్ చేసి న్యాయం చేయాలంటూ గిరిజన రైతు వేడుకోలు





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** ఆరుగాలం కష్టపడినా కానీ సరైన పంట లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే కృత్రిమ చర్యల ద్వారా కూడా రైతాంగం వ్యవసాయానికి స్వస్తి చెప్పే పరిస్థితి నెలకొంటుంది. ప్రతి ఏటా వ్యవసాయానికి వస్తున్న అడ్డంగులతోటి అధికారులకు ఎంత చెప్పినా స్పందించకపోవడంతో చివరకు విసిగి వేసారిన గిరిజన రైతు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఘటన కేసముద్రం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కేసముద్రం మండలం భుక్యా రామ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల వాంకుడోత్ వెంకన్న తండ్రి బాలు, గ్రామం భుక్యా రామ్ తండా అనే వ్యక్తి కేసముద్రం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 385 పట్టా పాస్ బుక్ నెంబర్T25080060038 లో రెండు ఎకరాల 30 గుంటలలో వ్యవసాయం చేసుకుంటూ ఉండేవాడు. ఇట్టి భూమిలో పసుపు,మిర్చి,పత్తి తదితర పంటలను సాగు చేసేవాడు. అయితే తన పంట పొలాన్ని ఆనుకొని ఓం సాయి రైస్ మిల్లు కొంతమంది బడా వ్యాపారాలు నిర్మించారని దీంతో ఆ రైస్ మిల్ నుండి వచ్చే వ్యర్థ పదార్థాలు దుమ్ము ధూళి పొగ వల్ల తన పంట పొలాలు నాశనం అయిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంట దిగిబడి తగ్గిపోతుందని, పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో తనకు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నానని వాపోయారు. నిరుపేద గిరిజన చుట్టుపక్కల రైతులు తమకు న్యాయం చేయాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా తమకు ఎలాంటి న్యాయం జరగలేదని,ఇప్పటికైనా పంట నష్టపోయిన తమకు నష్టపరిహారం అందించాలని, అలాగే రైస్ మిల్ ను సీజ్ చేయాలని కోరారు. ఆరు సంవత్సరాలుగా పంట నష్టం జరుగుతుందని,ఈ విషయం వివిధ హోదాలో అధికారులను దృష్టికి తీసుకుపోయిన తమకు న్యాయం జరగలేదని, ఇప్పటికైనా రైస్ మిల్లు పై వెంటనే చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## తన్వీదర్సింగ్ వాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పై ఇటీవల ఢిల్లీ బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్వీదర్సింగ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం రోజు ఆలేరు పట్టణంలో తన్వీదర్సింగ్ యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. తన్విదర్ సింగ్ బహిరంగంగా మాట్లాడుతూ మీ నానమ్మ నాన్నను చంపినట్లుగా నిన్ను కూడా చంపేస్తామని రాహుల్ గాంధీని అనడం ఈ విషయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాని హెూం మంత్రి అమిత్ షా గాని బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా గాని స్పందించకపోవడం బట్టి చూస్తే బిజెపి యొక్క హత్యా రాజకీయాలు స్పష్టంగా దేశ ప్రజలకు కనిపిస్తున్నాయి. భారత్ జోడోయాత్రతో ప్రజల నుండి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక ఈ విధంగా రాహుల్ గాంధీని అంటున్నారు. ఇందుకు నిరసనగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ఆదేశాల మేరకు తన్విదర్ సింగ్ యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్, నాయకులు కట్టగుమ్మల సాగర్ రెడ్డి, ఎమ్మెస్ విజయ్ కుమార్, నీల వెంకటస్వామి, సముద్రాల సత్యం,ఎగ్గిడి శ్రీశైలం, వల్లపు ఉప్పలయ్య , ముదిగొండ శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, జట్ట సిద్దులు, ఆలేటి అనిల్, ఆలేటి పాండు, మన్నె సంతోష్ , చకిలం శ్రీను,జూకంటి సంపత్, కలగుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, భీమ గాని ప్రభు, కొన్నే మల్లేష్, వెల్లి నవీన్, మెరుగు శ్రీధర్, ఎండి జావిద్, కోనపురం కర్ణాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జన సేవ సంఘం, దివ్యాంగ క్లబ్బు ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా తక్కెళ్ళపాడు గ్రామంలోని గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 140 భోజన ప్లేట్లు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం దాతలైన కీర్తిశేషులు సోమ అండమ్మ మరియు కిరణ్ కుమార్ నరేష్ కుమార్ జ్ఞాపకార్థంగా, సోమ వెంకయ్య అందించారు. ఇట్టి కార్యక్రమంలో సింగు రాంబాబు అధ్యక్షులు, కోల సైదులు ముదిరాజ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బియ్యం నాయుడు కోశాధికారి, స్కూలు ప్రధానోపాధ్యాయులు నరసింహ నాయక్, మండల నోడల్ అధికారి మంగ్యనాయక్, ఏ ఏ పి సి చైర్మన్ శివరంజని, దోమలపల్లి నాగయ్య, పంచాయతీ కార్యదర్శి శైలజ, సోమయ్య ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దాతల స్మృతి ప్రస్తావిస్తూ, విద్యార్థుల మౌలిక అవసరాలు తీర్చడంలో ఈ భాగస్వామ్యం ఎంతో అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పన...

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించుటకు అన్నీ చర్యలు తీస్కుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి రామిరెడ్డి తో కలసి గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన పై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందిస్తామని అన్నారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న ముసాయిదా ప్రచురించడం జరిగిందని అన్నారు.జాబితాపై సెప్టెంబర్ 13 నుంచి 21వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఈ నెల19 వ తేదీన మండల స్థాయిలో ఎంపీడీఓ ల ఆధ్వర్యంలో రాజకీయ రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారని, సెప్టెంబర్ 28న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను తో పాటు మ్యాపింగ్ ప్రక్రియ ను నూరు శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కారం చూపాలని అన్నారు. జిల్లాలో 13 మండలాల పరిధిలో 325 గ్రామ పంచాయతిల పరిధిలో 2828 వార్డులున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డివిల్పిఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ...





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ అవంతిపురం ఎస్సీ కాలనీ లో గల వినాయక మండపం వద్ద బుధవారం అంబేద్కర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మిర్యాలగూడ తాసిల్దార్ గణనాథుడు, ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తాసిల్దార్ మాట్లాడుతూ, "ప్రజలందరూ సుఖసంతోషాలతో శాంతియుతంగా జీవించాలని ఆ గణనాధుని కోరుకున్నాను, ఆయన కృప అందరి మీద ఉంటుంది," అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అవంతిపురం మాజీ సర్పంచ్ చిమట పద్మ మదర్, మాజీ ఎంపిటిసి పర్వతం లింగయ్య, శివాజీ చత్రపతి యూత్ కమిటీ సభ్యులు సుధీర్ బాబు, పద్మ, వీరయ్య, రవి, గువ్వ సైదులు, రవి, అజ్జు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ




WARANGAL DISTRICT CONGRESS COMMITTEE
Errabelli Swarna
President

**తరంగాలు /సంగెం**
బుధవారం రోజు సంగెం మండల కేంద్రం లో ఈ మధ్యన కాంగ్రెస్ పార్టీ కీ నష్టం వాటిల్లే విధంగా ప్రవర్తిస్తూన్నా వారిపై క్రమశిక్షణ చర్యలు క్రింద జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ సంగెం మండల కేంద్రానికి చెందిన మెట్టుపెల్లి ఏలీయా s/o ఉప్పలయ్య మరియు కాట్రపల్లి గ్రామానికి చెందిన మందాటి లక్ష్మారెడ్డి s/o నర్సింహారెడ్డి లను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారిచేయనైనది ఇట్టి కార్యక్రమంలో చోల్లేటి మాధవరెడ్డి అధ్యక్షులు, జనగాం రమేష్ అధికార ప్రతినిధి,పరకాల మెట్టుపెల్లి రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆగాపాటి రాజు యూత్ అధ్యక్షులు, కందగట్ల నరహరి మాజీ సర్పంచ్, బిక్కిరెడ్డి సంధ్యా మహిళా అధ్యక్షులు, అప్పాల కవితమహిళా బ్లాక్ నాయకులు, గుండేటి రాజు ఎస్ సి సెల్ అధ్యక్షులు, బొల్లెబోయిన కిషోర్ మాజీ సర్పంచ్, విలసాగరం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్, పులిసాంబయ్య,గుండేటి శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవం కనుల పండుగగా...

## -లడ్డు లక్కీ డ్రా విజేతగా సోమగాని శ్రీనివాస్ దంపతులు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గణేష్ ఉత్సవాలు కన్నుల పండుగగా ఘనంగా జరిగాయి. కమిటీ సభ్యులైన మంచుకొండ ప్రభాకర్, చోటు బాయ్, గౌరు వీరన్న, కాసర్ల రామారావు, సాంబశివరావు, పెద్ద వీరన్న ఆధ్వర్యంలో 11 రోజుల పాటు పూజలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో స్వామి వారి లడ్డు ప్రసాదం కోసం లక్కీ డ్రా నిర్వహించగా, సోమగాని శ్రీనివాస్ భవ్య దంపతులు లడ్డును గెలుచుకున్నారు. కమిటీ సభ్యులు, భక్తులు ఈ జంటకు అభినందనలు తెలియజేస్తూ, "వీరిపై దేవుని కృప ఎల్లప్పుడూ ఉండాలని, సిరిసంపదలతో జీవితంలో తులతూగాలని" ఆకాంక్షించారు.ఈ ఉత్సవాలు పూర్తిగా భక్తి పారవశ్యంలో సాగగా, కీర్తనలు, పూజలు, కార్యక్రమాలు సముచితంగా నిర్వహించబడ్డాయి.

# రెండేళ్ల వరకు బిడ్డను కంటికి రెప్పలా చూసుకోవాలి.

## -ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి..



**వరంగల్ ప్రతినిధి/ వరంగల్:**
పుట్టిన బిడ్డను రెండేళ్ల వరకు కంటికి రెప్పలా చూసుకోవాలని ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. బుధవారం 32వ డివిజన్ కమ్యూనిటీ హాల్ లో పోషణ మాసం సెప్టెంబర్ 2024 సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గర్భిణీ అని తెలిసినప్పటినుండి బిడ్డ రెండు సంవత్సరంల వరకు (1000రోజుల) ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి ముందుగా మంచి పౌష్టికాహారం తీసుకుంటూ అనారోగ్యం,రక్తహీనతకు గురికాకుండా చూసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టడం తో పాటు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.ఏడో నెల నుంచి అనుబంధాహారం కొనసాగిస్తూ కనీసం మూడు సంవత్సరాల వరకు బిడ్డకు తల్లిపాలు తప్పకుండా ఇస్తూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని తెలిపారు.అనంతరం పిల్లలకి అన్నప్రాసన చేసి, తల్లులకు, పిల్లలకు హ్యాండ్ వాష్ స్టెప్స్ నేర్పించడం జరిగింది. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది మోహన్ రావు, విజయ, ఆశ సులోచన,అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, శ్రీలత ,సరిత, రాధా , కళ్యాణి ,స్వరూప, సవిత,సునీత ఆయాలు, అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# రూ.,150 కోట్లతో నాలుగు

## అండర్ పాస్ ల నిర్మాణం... భూమి పూజ చేసిన కోమటిరెడ్డి





**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గంలో 150 కోట్లతో నిర్మించబోతున్న 4 ఫ్లైఓవర్స్ కి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మరియు నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి , మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ అర్ మరియు నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు 10 కోట్లతో స్కిల్స్ డెవలప్ మెంట్ సెంటర్ నీ ప్రారంభించబోతునట్టు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే - బి ఎల్ ఆర్ మాట్లాడుతూ గత పాలకులు నువ్వు ఏం తీసుకొచ్చావు మిర్యాలగూడ కి అని నన్ను విమర్శిస్తున్న వారికి చెప్తున్నాను. మీరు 10 ఏళ్లలో తీసుకొని రాలేని 150 కోట్ల నిధులను నేను కేవలం 10 నెలల్లోనే తీసుకొచ్చాను అని అన్నారు. నేను మీ లాగ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే నాయకుణ్ణి కాదు. నేను ప్రజల క్షేమం కోసం నిత్యం పోరాడే నాయకుడిని అని అన్నారు. అనంతరం హౌసింగ్ బోర్డు క్లియో స్పోర్ట్స్ గ్రౌండ్ నందు నిర్వహించిన గురుపూజోత్సవంలి కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు .

# వరంగల్ క్రైమ్స్ ఏసీపీ గా భోజరాజు



వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ ఏసీపీ గా యం. భోజరాజు నియమించబడ్డారు. ప్రస్తుతం ఖమ్మం క్రైమ్ ఏసీపీగా పనిచేస్తున్న భోజరాజు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ క్రైం ఏసీపీగా బుధవారం బాధ్యతలు చెపట్టారు. 1995 బ్యాచ్ చెందిన భోజరాజు గతంలో వరంగల్ ట్రాఫిక్ ఏసీపీగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది నూతన క్రైం ఏసీపీని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థి యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ.

**-విద్యార్థుల సమస్యలను పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.**
**-విద్యాశాఖ మంత్రిని నియమించాలి.**
**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యం.**



**తరంగాలు/ఖమ్మం టౌన్/**
తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 22న హన్మకొండలో తలపెట్టిన విద్యార్థి యుద్ధభేరి పోస్టర్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యనారాయణ ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ సంక్షేమ, గురుకుల హాస్టల్లో మెస్ చార్జీలు మూడింతలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్టూడెంట్ పే కమిషన్ ఏర్పాటు చేయడం టిఎస్ఎస్ఏ పోరాట ఫలితమే అని అన్నారు. సంక్షేమ హాస్టల్ లోని పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్లో జరిగే విద్యార్థి యుద్ధభేరి మహాసభను విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నరసింహ చారి, వీరేష్, ధర్గేష్, రమేష్, సందీప్, రాధిక, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకం కలిసిన అచ్చంపేట ఎమ్మెల్యే



**అచ్చంపేట తరంగాలు**
అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకం కలిసి నియోజకవర్గంలో కావలసిన అభివృద్ధి పనుల మంజూరుకై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కలిసి విజ్ఞప్తి చేసినడా. చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే అచ్చంపేట సానుకూలంగా స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం త్వరలో అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించి సాగునీరు, విద్యా, వైద్యం ఉపాధి అన్ని రంగాల్లో అచ్చంపేట ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది... గౌరవ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయం




**గోపాల్పేట్ తరంగాలు**
గోపాల్పేట్ మండల కేంద్రంలో వారం క్రితం షార్ట్ సర్క్యూట్ తో ప్రసాద్ ఫోటో స్టూడియో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో బాధితుడికి రూ. 2.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న వనపర్తి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున బాధితుడికి ఎల్ఈడి మానిటర్ ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాము మాట్లాడుతూ నష్టపోయిన బాధితుడికి ఆర్థిక సహాయం అందజేయాలని,ఆర్థికంగా వెనుకబడిన ఫోటోగ్రాఫర్లకు షరతులు లేకుండా లోన్ లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యాదగిరి, నిరంజన్, కోశాధికారులు బాలు, శ్రీనివాస్, మాజీ సెక్రెటరీ చంద్రశేఖర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ రఫీ,కుటుంబ భరోసా ఇంచార్జ్ సూరి, సహాయ కార్యదర్శి నజీర్, ఈశ్వర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్యామ్లాల్, ఫోటోగ్రాఫర్స్ వివిచారి, రాజు, రమేష్, రవి సాగర్, సుంకరి రాము, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట చెరువులో గుర్తు తెలియని స్త్రీ మృతదేహం

**-సబ్ ఇన్స్పెక్టర్ నార్సింగి పోలీస్ స్టేషన్**



**రజేంద్ర నగర్ సెప్టెంబర్18: తరంగాలు**
తేదీ 18.9.2024 న ఉదయం దాదాపు 10 గంటలకు, నార్సింగి పెట్రోలింగ్ మొబైల్ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నెమలి ఫామ్ హౌస్ కి సమీపము లో గండిపేట చెరువులో ఒక మృతదేహం నీటిలో తేలియాడుతున్నది అని సమాచారం రావడంతో వెంటనే నేను మరియు మా యొక్క సిబ్బంది అట్టి ప్రదేశానికి చేరుకొని పరిశీలించి చూడగా అట్టి మృతదేహము ఆడ వ్యక్తి అయి ఉండి వయసు అందాజ 25 నుంచి 30 సంవత్సరాలు ఉన్నది. మెరూన్ కలర్ టాప్ మరియు క్రీం కలర్ లెగ్గిన్ ధరించియున్నది. మెడలో నల్లని దారముతో కూడిన తాయత్తు ధరించి యుండి, అట్టి తయాత్తు పైన ముస్లిమ్స్ లకు సంబందించిన్న చిహ్నం ఉన్నది. అయితే ఇట్టి శవము యొక్క మొఖము మొత్తము ముక్కలు ముక్కలుగా అయ్యి గుర్తు పట్టడానికి వీలు లేకుండా అయినది. ఇట్టి మృతదేహాన్ని పరిశీలించి చూడగా ఇట్టి శవము గత పది నుంచి 15 రోజుల క్రితమే వరదలలో కొట్టుకు వచ్చి ఉండవచ్చు లేదా చనిపోయి ఉండవచ్చు లేదా ఇంకేదైనా కారణంచే చనిపోయి ఉండవచ్చు. సరైన మరణ కారణం కొరకు ఉస్మానియా మార్చరీకి తరలించి పోస్టుమోర్టెమ్ నిర్వహించబడును కావున ఎవరికైనా ఇట్టి చనిపోయిన ఆడ మనిషి గురించి తెలిసినచో నార్సింగి పోలీస్ స్టేషన్ 8712568341 మరియు 9490617189 లకు సంప్రదించగలరు. ఎ.మురలీధర్ ఎస్సై నార్సింగి పోలీస్ స్టేషన్ 8712568341

## గణేష్ నిమజ్జనంలో భగవద్గీతల పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**వనపర్తి తరంగాలు**
వనపర్తి లోని 25వ వార్డు ఎన్టీఆర్ కాలనీ లో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన ఊరేగింపులో బిజెపి నాయకులు పాల్గొని నిర్వాహకులకు భగవద్గీతలను పంపిణీ చేసి గీత సారాంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము రాయన్న సాగర్ విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు కామినేని హాస్పిటల్

**- లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో చుక్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**



**తలకొండపల్లి తరంగాలు**
వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 261 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ AMC మాజీ చైర్మన్ నాల్లపురం శ్రీనివాస్ రెడ్డిలి సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జూలూరు రమేష్, కొండల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాండు రెడ్డి, మదుసూదన్ రెడ్డి, కే ఓంకారం, విరేష లింగం, మాజీ ఎంపీటీసీ యాదయ్య, శ్రీధర్ రెడ్డి, మల్లా రెడ్డి, బాల మల్లేష్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్ మల్లేష్ రమేష్ నరేష్ రెడ్డి, కలూరి మల్లేష్, లక్నమోని శ్రీను, టీ మల్లేష్, జి కృష్ణయ్య, కిషోర్ నాయక్ పాండు నాయక్ టీ శ్రీను, ఎల్ శ్రీను, బైకని శ్రీశైలం, మల్లేష్, తుమ్మ రమేష్, అశోక్ గౌడ్, పత్రికా మిత్రులు ANM ఆశా వర్కర్లు నాయకులు వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**-ఎస్ ఐ వెంకటేష్**

**ఆమనగల్ తరంగాలు**
ఈనెల 28న ఆమనగల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది అని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ఎస్ ఐ వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు. చిన్న చిన్న తగాదాలు, యాక్సిడెంట్లు, భూతగాదాలు, చిన్న చిన్న దొంగతనం వంటి కేసులు పెద్దల సమక్షంలో మాట్లాడుకొని రాజీ పడవచ్చు అని సెప్టెంబర్ 18 నుంచి 28 వరకు కోర్టులో రాజీ పడే అవకాశం ఉంది. గ్రామ పెద్దలు రాజీ చేస్తే భవిష్యత్తులో ఎలాంటి గొడవలు జరగవు అని ఆయన పేర్కొన్నారు.

## పాల రైతుల బిల్లుల కోసం బిఆర్ఎస్ ధర్నా



**ఆమనగల్ తరంగాలు**
కడ్తాల్, అమనగల్, మాడ్గుల, తలకొండపల్లి ప్రాంతాల విజయ డైరీ పాల రైతులు మూడు నెలలుగా బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారు అని అమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ మాట్లాడుతూ రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, గత ప్రభుత్వంలో ఇచ్చిన మాదిరిగా 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అమనగల్ నుండి అసెంబ్లీ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి, అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కుమార్ సరిత పంతునాయక్, సర్పంచ్ సోనా శ్రీను నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు, బాలస్వామి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పరమేష్, రమేష్ నాయక్, బద్దు, మల్లేష్, మాల్యా నాయక్, శివ కుమార్, భాస్కర్ రెడ్డి, శేఖర్, స్కైలాబ్, మహేష్, నర్య, లక్ష్మణ్, రమేష్, గణేష్, బాలస్వామి, భీమయ్య, భాస్కర్, రవీందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం సిఐటియు రిలే నిరాహార దీక్షలు




**కాటేదాన్ తరంగాలు**
సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కమిటీ కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ దీక్షకులకు ముఖ్య అతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్ర కుమార్ హాజరై దీక్షలో పాల్గొన్న కార్మికులకు సిఐటియు కండువా కప్పి దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటేదాన్ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఉన్నాయి. బిస్కెట్, ఆయిలు, కుర్కురే, మసాలా పాపడు, ప్లాస్టిక్ కవర్స్, మిర్చి, పసుపు, ఐరన్ డ్రమ్స్, కలర్ చాక్లెట్, ప్లైవుడ్ గ్లాస్ ఇలా అనేక పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమలలో వలస కార్మిక చట్టం 1979 ని అమలు చేయట్లేదు. కనీస వేతనాల జీవులను అమలు చేయాలి కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఈఎస్ఐపీఎఫ్ ఉద్యోగ భద్రత ఐడెంటి కార్డ్స్ వసతి కల్పిస్తూ కార్మికులందరికీ ఎన్ని గంటల పని దినం అమలు చేస్తూ పరిశ్రమలలో కార్మికులకు సంబంధించిన కేవైసీని మెయింటెనెన్స్ చేయాలి. అనేక పరిశ్రమల ముందు కనీసం పరిశ్రమ ఉత్పత్తి జరుగుతున్న వివరాలతో కూడిన మేం బోర్డ్ ఏర్పాట్లు చేయట్లేదు పరిశ్రమ యజమానులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పట్టించుకోని లేబర్ అధికారులు పరిశ్రమలో కార్మికుల వివరాలతో కూడిన రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలి. అనేక పరిశ్రమంలో పనిచేస్తున్న నాన్ పెర్మనెంట్ కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలలో కార్మికులకు అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలలో కార్మిక చట్టాల ఆధారంగా బెనిఫిట్స్ ఇవ్వకుండా పర్మనెంట్ చికిత్స చేయించకుండా కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారు. పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులు కార్మికులు అందరికీ పర్మనెంట్ కార్మికుల మాదిరిగా వేతనాలు ఇవ్వాలి. ఫైనల్ చేసిన 5 జీవోలు నోటిఫికేషన్ గత ప్రభుత్వం సవరణ గెజిట్ చేయడం జరిగింది. ఆర్ జీవోలను వెంటనే ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయాలి. కనీస వేతనాలజీవోలను పెరిగిన ధరలకు అనుగుణంగా వెంటనే సవరణ చేయాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ఈనెల 30వ తేదీన హక్కుల సాధన కోసం జరిగే కార్మిక భవన్ ముట్టడి ధర్నాకు కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నటువంటి కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. నిరంతరం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న సమస్యలపై సర్వేలు, అధ్యయాలు చేస్తూ కార్మికులకు ఎలాంటి సమస్యలున్న ముందుండి పనిచేస్తున్నటువంటి సంఘం సిఐటియు సంఘం కాబట్టి కార్మికులందరూ తమ సమస్యలు పరిష్కారం కోసం ముందుకు రావాలని ఈ రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేయడం జరిగింది. రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సిఐటియు కాటేదాన్ క్లస్టర్ నాయకులు... బి బాల్రాజ్, ఎన్ గోపాల్, ఎస్ రంగయ్య, ఎం వెంకటేష్, డీకే రాములు, కే రాజు, కే సత్యనారాయణ, ఎండి సత్తార్, జావిద్, ఏం ఆనంద్ తదితరులు ఉదయం నుండి సాయంత్రం వరకు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది.

## లడ్డూ వేలంలో పాటలో 175000/- వరికుప్పల శ్రీనివాస్ గారు దక్కించుకున్నారు.



**యాచారం తరంగాలు**
నల్లవెల్లి ఓం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి లడ్డూ వేలంలో పాటలో 175000/- వరికుప్పల శ్రీనివాస్ గారు దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఉప సర్పంచ్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టాస్క్ సిఓఓగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని సన్మనిస్తున్న కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి.

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి అభినందనల వెల్లువ



**ఆమంగల్లో తరంగాలు**
హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సిఓఓ గా బాధ్యతలు చేపట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని టాస్క్ కార్యాలయంలో కల్వకుర్తి ప్రాంత యువకులు కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపోతు అనిల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దారెడ్డి అభినవ్ రెడ్డి, కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇమ్రాన్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్, మల్లేష్, జంతుక మహేష్, వర్త్యవత్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రజినీ కర్ రెడ్డిని సన్మానించిన కంతి మధు




**ఆలేరు తరంగాలు**
ఆలేరు మండలం ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన రజనీకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ బాక్స్ అందజేసి శాలువాతో సన్మానం చేసిన సారాజిపేట గ్రామం మాజీ అధ్యక్షుడు కంతి మధు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి దేవిని దర్శించుకున్న అసెంబ్లీ స్పీకర్



**చిలిపిచేడ్ తరంగాలు**
మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం లోని చిట్కుల్ గ్రామ శివారులో మంజీరా నది తీరాన వెలసిన శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం నాడు సందర్శించారు. ఆయనకు ఆలయ పూజారులు ప్రభాకర్ శర్మ,మోతిలాల్ శర్మలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శ్రీ చాముండేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

# ఆమనగల్ పట్టణంలో లడ్డు వేలం రికార్డు

**ఆమనగల్ తరంగాలు**
ఆమనగల్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కాలనీలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు తొమ్మిది రోజులు పాటు విశేష పూజలందుకున్నారు. సోమవారం రాత్రి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంలో పట్టణానికి చెందిన కౌకుంట్ల శరత్ రెడ్డి 1.70 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. ఇది ఆమనగల్ పట్టణంలో రికార్డు ధరగా ప్రజలు భావిస్తున్నారు. ధనలక్ష్మి మాలను మంచుకొండ చంద్రశేఖర్ 1,02,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఆపిల్ కలశం శాలువాను పసునూరి విష్ణుమూర్తి 55,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రహీతలకు శాలువాతో సన్మానించి, పుర వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.



## వినాయక మండపాల లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు తరంగాలు**
ఆలేరు మండలం కేంద్రంలోని వివిధ వార్డులలో వినాయక మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాలని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కాన్సెప్ట్ నాయకులు శాలువాలతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, ఆలేరు ఎస్ఐ రజనీకర్ రెడ్డి, సీఐ కొండలరావు, జిల్లా మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, చింతలపూడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగు ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్, బాలరాజు గౌడ్, అడ్వకేట్ రావుల రవీందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలు



**శేరిలింగంపల్లి తరంగాలు**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరించే విధంగా ముందుకు సాగమని సూచించారు. రోడ్ లో డ్రైనేజీలు సరిగా లేవని కాంగ్రెస్ ప్రభుత్వం కొంచెం పట్టించుకోవాలని కేటీఆర్ చెప్పారు. నీ వెనుక అండగా ఎప్పుడు మన టిఆర్ఎస్ ప్రభుత్వం తోడు ఉంటాడని హామీ ఇచ్చారు.

# శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాల సముదాయ సమావేశాన్ని సందర్శించిన ఎంఈఓ, సీఎంఓ

**వనపర్తి తరంగాలు**
శ్రీరంగాపూర్ మండల వనరుల కేంద్రంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల సముదాయ సమావేశాన్ని ఉమ్మడి మండల విద్యాధికారి జయరాములు, వనపర్తి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి యుగంధర్ సందర్శించారు. న్యాస్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి: జయరాములు సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ నవంబర్ నెలలో జరగనున్న న్యాస్ పరీక్షకు విద్యార్థులను పూర్తిగా సన్నద్ధం చేసి తద్వారా వనపర్తి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. న్యాస్ మాదిరి పరీక్షలను నిర్వహించి ప్రశ్నా పత్రాలను విశ్లేషించాలని కోరారు. ఆసక్తికరంగా బోధన: సీఎంఓ యుగంధర్. ప్రస్తుతం పాఠశాలల్లో అమలవుతున్న %ఖీూచీ% కార్యక్రమాన్ని వివిధ రకాల బోధనాభ్యాసన సామాగ్రి



మరియు వినూత్న బోధన పద్ధతులను ఉపయోగించి ఆసక్తికరంగా మార్చాలని వనపర్తి జిల్లా మోబిలైజేషన్ అధికారి యుగంధర్ ఉపాధ్యాయులను కోరారు. పీరియడ్ పథకం, పాఠ్యపుస్తకం మరియు వర్క్ బుక్ ల మధ్య సారూప్యత ఉండేలా చూసుకోవాలని అన్నారు. సముదాయ సమావేశాన్ని ఎజెండా ప్రకారం రిసోర్స్ పర్సన్ వసంతపురం రాజు నిర్వహించారు. ఇట్టి సమావేశంలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 50 శాతం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ శ్రీలత పాల్గొన్నారు. మిగతా 50 శాతం మంది రేపు హాజరుకానున్నారు.

## ప్రతి సోమవారం ప్రజావాణి

### -తహసిల్దార్ ముసాదిక్



**చిలిపిచేడ్ తరంగాలు**
మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో బుధవారం నాడు మండల రెవెన్యూ అధికారి ముసాదిక్ ప్రజావాణి పై ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం మండలంలోని తాహాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం నాడు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వారికి ఏ సమస్యలు ఉన్న ప్రజావాణి కార్యక్రమానికి హాజరై వారి సమస్యలపై దరఖాస్తు చేసుకోగలరని ఇట్టి సదవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి




**నల్లగొండ తరంగాలు**
బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి దీప్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో బాలికల సంరక్షణ, చట్టాలు హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలపై జరిగే అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్య ద్వారా సమాజంలో అసమానతలు తొలగిపోతాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హాస్టల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రివర్స్ గేర్ ఆప్షన్‌తో సరికొత్త ఈ-బైక్



ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ ఉంది. దీనిని ఆదరించే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా స్కూటర్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే ఈ-బైక్ ల విషయానికి వస్తే మార్కెట్లో వీటి సంఖ్య కాస్త తక్కువే. ఇప్పుడిప్పుడే ఈ-బైక్స్ ను కంపెనీలు మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి. ఈ-బైక్ సెగ్మెంట్లో మన దేశంలోనే టాప్ బ్రాండ్ రీవోల్ట్ మోటార్స్. దీని నుంచి వస్తున్న బైక్స్ మార్కెట్లో ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. కాగా ఇప్పుడు ఇదే బ్రాండ్ నుంచి మరో ఎలక్ట్రిక్ బైక్ లాంచ్ అయ్యింది. దీని పేరు రీవోల్ట్ ఆర్‌వీ1. ఇది రెండు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. ఆర్‌వీ1, ఆర్‌వీ1 ప్లస్. వీటి ధరలు వరుసగా రూ. 84,990, రూ. 99,990. ఈ ధరలు ఎక్స్ షోరూం. పెట్రోల్ బైక్ నడపాడానికి అవసరమయ్యే ఖర్చులో కేవలం 5శాతంతో ఈ ఈ-బైక్ నడపవచ్చని రీవోల్ట్ కంపెనీ ప్రకటించింది. అంటే దాదాపు 95శాతం రన్నింగ్ కాస్ట్ మిగులుతుందని చెబుతోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..రీవోల్ట్ ఆర్‌వీ1 స్పెసిఫికేషన్స్.. రీవోల్ట్ తీసుకొచ్చిన ఈ కొత్త బైక్లో ఎలక్ట్రిక్ బైక్ మిడ్-మోటార్, చైన్ డ్రైవ్ సిస్టమ్ ఉంటుంది. ఈ బైక్ రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. ఒకటి 2.2కేడబ్ల్యూహెచ్ ఇది 100కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. మరొకటి 3.24కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఇది 160 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఆర్‌వీ1 ప్లస్ లో ఫాస్ట్ చార్జింగ్ టెక్నాలజీ ఉంటుంది. ఇది కేవలం 1.5 గంటల్లో బ్యాటరీని చార్జ్ చేస్తుంది. దీని పేలోడ్ సామర్థ్యం 250 కిలోలుగా ఉంది. దీని గరిష్ట వేగం గంటకు 75కిలోమీటర్లు. ఓలా నుంచి ఇటీవల వచ్చిన రోడ్ స్టర్ సిరీస్ లోని రోడ్ స్టర్ ఎక్స్ బైక్ కి పోటీగా ఉండనుంది.

**రీవోల్ట్ ఆర్‌వీ1 ఫీచర్స్..**

ఈ కొత్త ఈ-బైక్లో ఎల్ఈడీ హెడ్ లైట్స్ ఉంటాయి. ఆరు అంగుళాల డిజిటల్ ఎల్సీడీ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, డ్యూయల్ డిస్క్ బ్రేక్స్ వంటివి ఉంటాయి. ఈ బైక్ భారీ టైర్లతో వస్తుంది. డిస్క్ బ్రేకులు ప్రయాణంలో భద్రతకు హామీనిస్తాయి. దీనిలో వివిధ రకాల డ్రైవింగ్ మోడ్స్ అందుబాటులో ఉంటాయి. స్పీడ్ మోడ్స్, రివర్స్ మోడ్స్ వంటి మల్టీ రైడింగ్ ఎక్స్ పీరియన్స్ ను అందిస్తుంది. రివర్స్ మోడ్ తో పార్కింగ్ సమయాల్లో ఇబ్బందులకు తొలగిస్తుంది

# భారతదేశంలో పెరుగుతున్న మిలియనీర్ల సంఖ్య!

దేశంలోని మిలియనీర్ల సంఖ్య భారీగా పెరిగింది. గత ఐదేళ్లలో రూ.10 కోట్ల కంటే ఎక్కువ సంపాదిస్తున్న భారతీయుల సంఖ్య 63 శాతం పెరిగింది. సెంట్రమ్ ఇనిస్టిట్యూషనల్ రీసెర్చ్ తన నివేదికలలో ఈ సమాచారాన్ని ఇచ్చింది. నివేదిక ప్రకారం.. ఏటా రూ. 5 కోట్లకు పైగా సంపాదించే వారి సంఖ్య 49 శాతం పెరిగి 58,200కి చేరుకుంది.

**-31,800 మంది సంపాదన రూ.10 కోట్ల కంటే ఎక్కువ:**

సెంట్రమ్ ఇన్స్టిట్యూషనల్ రీసెర్చ్ ఈ నివేదిక వచ్చింది. ఈ నివేదిక ప్రకారం, ఏటా రూ.10 కోట్లకు పైగా సంపాదించే వారి సంఖ్య గత ఐదేళ్లలో 63 శాతం పెరిగింది. దేశంలో ఏటా రూ.10 కోట్ల కంటే ఎక్కువ సంపాదిస్తున్న వారు 31,800 మంది ఉన్నారని, 2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి 2023 వరకు గత ఐదేళ్ల మధ్య వీరి సంఖ్య భారీగా పెరిగిందని ఈ నివేదికలో పేర్కొంది. 10 లక్షల మంది సంపాదన రూ. 50 లక్షల పైనే.. సెంట్రమ్ ఇన్స్టిట్యూషనల్ రీసెర్చ్ ప్రకారం, ఏటా రూ. 50 లక్షల కంటే ఎక్కువ సంపాదిస్తున్న భారతీయుల సంఖ్య



25 శాతం పెరిగింది. ఏటా రూ. 50 లక్షల కంటే ఎక్కువ సంపాదిస్తున్న వారి సంఖ్య దాదాపు 10 లక్షల మంది ఉన్నారు. 2018-19 నుండి 2023-24 ఆర్థిక సంవత్సరం మధ్య సంవత్సరానికి రూ. 10 కోట్ల కంటే ఎక్కువ సంపాదించే వారి సంఖ్య సంవత్సరానికి 121 శాతం పెరిగింది. అటువంటి వ్యక్తుల మొత్తం సంపద రూ. 38 లక్షల కోట్లకు చేరుకుంది. ఏటా రూ.5 కోట్ల కంటే ఎక్కువ సంపాదిస్తున్న వారి సంఖ్య ఏటా 106 శాతం పెరిగి, ఈ కేటగిరీలోకి వచ్చే వ్యక్తుల మొత్తం సంపద రూ.40 లక్షల కోట్లకు చేరుకుంది. ఏటా రూ.50 లక్షల కంటే ఎక్కువ సంపాదిస్తున్న వారి సంఖ్య 64 శాతం పెరిగి ఐదేళ్లలో వారి సంపద రూ.49 లక్షల కోట్లకు పెరిగింది.

భారతదేశంలో అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు, అల్ట్రా హై నెట్ వర్త్ వ్యక్తుల మొత్తం ఆర్థిక ఆస్తులు 2023 నాటిక 1.2 ట్రిలియన్ నుండి 2028 నాటికి 2.2 ట్రిలియన్లకు పెరుగుతాయని నివేదిక అంచనా వేసింది. 2023-2028లో ఈ వర్గంలోకి వచ్చే వ్యక్తుల సంపదలో వార్షికంగా 13 నుండి 14 శాతం పెరుగుదల ఉంటుంది. ప్రజల ఆదాయం ఇంత భారీగా పెరిగినప్పటికీ, సంపదలో కేవలం 15 శాతం మాత్రమే నిపుణులు నిర్వహిస్తున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సంఖ్య 75 శాతంగా ఉందని పరిశోధన నివేదికలో పేర్కొంది.

# ఎన్‌పీఎస్ వాత్సల్య షురూ

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో భాగంగా వాత్సల్య పథకాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. దీంతో పెన్షన్ అకౌంట్‌లో మదుపు చేయడం ద్వారా తమ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులకు పొదుపు చేసే అవకాశం దక్కుతున్నది. ఎన్‌పీఎస్ చాలా ఆకర్షణీయమైన రాబడులను అందిస్తుందని, పిల్లల కోసం పొదుపు చేసే చక్కని అవకాశం దీనిద్వారా తల్లిదండ్రులకు దొరికిందని మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. అలాగే ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా 14 శాతం, కార్పొరేట్ రుణాల నుంచి 9.1 శాతం, జీ-సెక్యూరిటీలతో 8.8 శాతం రాబడులను ఎన్‌పీఎస్ ఖాతాదారులు పొందారని చెప్పారు. కాగా, పిల్లల కోసం ఇప్పటికే ఉన్న ఎన్‌పీఎస్‌కు ఈ ఎన్‌పీఎస్



వాత్సల్య ఓ పొడిగింపు. ఈ ఎన్‌పీఎస్ అకౌంట్ల నుంచి ఉపసంహరణ కోసం మార్గదర్శకాలు సిద్ధం కావాల్సి ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను జూలైలో పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ఈ స్కీంను పరిచయం చేసిన విషయం తెలిసిందే. ఈ స్కీం వివరాల్లోకి వెళితే..

-పోస్టాఫీస్ లేదా బ్యాంక్ శాఖల్ని సంప్రదించడం ద్వారా భౌతికంగా ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను పిల్లల తల్లిదండ్రులు తెరుచుకోవచ్చు.

-ఆన్‌లైన్ ద్వారా కూడా ఎన్‌పీఎస్ వాత్సల్య అకౌంట్‌ను పొందవచ్చు.

-18 ఏండ్ల దిగువన ఉన్న పిల్లల కోసం తల్లిదండ్రులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. పిల్లలకు 18 ఏండ్లు దాటిన తర్వాత దానంతటదే ఈ ఖాతా రెగ్యులర్ ఎన్‌పీఎస్ అకౌంట్‌గా మారిపోతుంది.

-60 ఏండ్లు నిండిన తర్వాతే ఖాతాదారునికి పెన్షన్ రావడం మొదలవుతుంది.

-ఏటా కనీస విరాళం రూ.1,000తో ఈ ఖాతాలను తెరుచుకోవచ్చు.

# మహిళా టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ.66 కోట్లు

మహిళల టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ విషయంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరల్డ్ కప్ లో మెన్స్ క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు ప్రైజ్‌మనీ అందిస్తామని ప్రకటించింది. వచ్చే నెల జరగనున్న మహిళల టీ20 ప్రపంచకప్ నుంచే ఈ కొత్త విధానం అమలులోకి వస్తుందని పేర్కొంది. ఈ నిర్ణయంతో టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచిన టీమ్ రూ.19 కోట్ల ప్రైజ్‌మనీ దక్కించుకోనుంది. గత టీ20 ప్రపంచకప్ ప్రైజ్‌మనీతో పోలిస్తే ఇది 134 శాతం అధికం. రన్నరప్‌గా నిలిచిన టీమ్ కు రూ.9 కోట్ల క్యాష్? ప్రైజ్ అందుకుంటుంది. సెమీ ఫైనల్‌లో ఓడిన రెండు టీమ్స్ కు గతంలో 2,10,000 అమెరికన్ డాలర్లు ఇవ్వగా.. ఇప్పుడు దానిని 6,75,000 అమెరికన్ డాలర్లకు పెంచారు. మొత్తం ప్రైజ్‌మనీ 7,958,080 అమెరికన్ డాలర్లు (రూ.66 కోట్లు). గతంతో పోలిస్తే ఇది 225 శాతం అధికం. మహిళల టీ20 వరల్డ్ కప్ అక్టోబర్ 3 నుంచి 20 వరకు



యూఏఈ వేదికగా జరగనుంది. అయితే, వరల్డ్ కప్ బంగ్లాదేశ్? లో జరగాల్సి ఉండగా.. అక్కడ కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఐసీసీ యూఏఈకి వేదికను మార్చింది. మొత్తం 10 టీమ్స్ ను రెండు గ్రూప్ లుగా డివైడ్ చేశారు. గ్రూప్ లోని ప్రతి టీమ్ ఇతర టీమ్ తో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ప్రతి గ్రూప్ నుంచి టాప్2లో నిలిచిన టీమ్స్ సెమీఫైనల్ కు చేరుతాయి. గ్రూప్ - ఏలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక.. గ్రూప్ బిలో సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్‌ఉ న్నాయి. భారత్ అక్టోబర్ 4న న్యూజిలాండ్, 9న శ్రీలంక, 13న ఆస్ట్రేలియాతో ఆడుతుంది. భారత్ - పాక్ మ్యాచ్ అక్టోబర్ 6న దుబాయ్‌లో జరగనుంది.

# పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్‌గా రికీ పాంటింగ్..!

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్‌కు హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. కాగా.. ఐపీఎల్ 2024 తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని విడిచిపెట్టింది. ఈ క్రమంలో.. పాంటింగ్‌కు పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. పాంటింగ్ చాలా కాలం పాటు ఢిల్లీ జట్టుకు హెడ్ కోచ్‌గా కొనసాగాడు. కానీ.. ఢిల్లీ క్యాపిటల్స్ అనుకున్న స్థాయిలో రాణించలేదు. ఈ క్రమంలో.. జట్టు అతన్ని వదిలేసింది. మరోవైపు.. రికీ పాంటింగ్‌తో పంజాబ్ కింగ్స్ భారీ ఒప్పందం చేసుకుంది. పంజాబ్ కింగ్స్ రికీ పాంటింగ్‌తో భాగస్వామి కాబోతున్నట్లు సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో.. పాంటింగ్ ప్రధాన కోచ్‌గా నియమితులైనట్లు అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ఐపీఎల్ 2025కి ముందు పంజాబ్ కింగ్స్ కి ప్రధాన కోచ్‌గా రికీ పాంటింగ్ నియమితులైనట్లు ధృవీకరించింది. ఏడేళ్ల పాటు ఢిల్లీ



క్యాపిటల్స్ జట్టుతో ఉన్న పాంటింగ్.. రెండు నెలల క్రితమే బయటికొచ్చారు. పాంటింగ్ పంజాబ్ కింగ్స్ జట్టుతో కొన్ని సంవత్సరాల పాటు పని చేసేలా ఒప్పందంపై సంతకం చేశాడు. కాగా.. జట్టు మిగిలిన కోచింగ్ స్టాఫ్‌పై పాంటింగ్ తుది నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. గతేడాది నుంచి కోచింగ్ యూనిట్‌లో ఎవరెవరు మిగిలారు అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. కాగా.. ఐపీఎల్ 2024లో పంజాబ్ కింగ్స్ జట్టుకు ట్రెవర్ బేలిస్ హెడ్ కోచ్‌గా ఉన్నారు. సంజయ్ బంగర్ క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్‌గా, చార్లెస్ లాంగెవెల్ట్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా.. సునీల్ జోషి స్పిన్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ నాలుగు సీజన్లలో ముగ్గురు హెడ్ కోచ్‌లను మార్చింది. 2024 సీజన్‌లో జట్టు తొమ్మిదో స్థానంలో నిలిచింది. 2014 నుంచి ఐపీఎల్ ప్లేఆఫ్‌కు పంజాబ్ అర్హత సాధించలేదు. అయితే.. ఇప్పుడు ఈ ఛాలెంజ్‌ని అధిగమించే బాధ్యత రికీ పాంటింగ్‌దే. పాంటింగ్‌కు మొదటి అసైన్‌మెంట్ ఏమిటంటే.. అతను ఏ ఆటగాళ్లను రిటైన్ చేస్తాడు.. ఎవరిని విడుదల చేస్తాడు. మెగా వేలంలో టార్గెట్ ఏ ఆటగాళ్లపై ఉంటుందనేది.

# స్పోర్ట్స్

## ప్రపంచ నంబర్-1 ఆల్‌రౌండర్ గా లియామ్ లివింగ్‌స్టోన్



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) బుధవారం టీ20 ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ తన అద్భుతమైన ప్రదర్శనతో ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లి నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో లియామ్ బ్యాట్, బాల్‌తో అదరగొట్టాడు. లివింగ్‌స్టోన్ రెండు మ్యాచ్‌ల్లో 124 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు. ఒక మ్యాచ్‌లో లియామ్ లివింగ్‌స్టోన్ 47 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 87 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ రెండో టీ20లో 194 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. రెండు మ్యాచ్‌లలో అతను అత్యుత్తము ప్రదర్శన చూపించడంతో.. లియామ్ ఏడు స్థానాలు ఎగబాకి ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ దూసుకొచ్చాడు. అంతకుముందు.. మొదటి స్థానంలో మార్కస్ స్టైనిస్ ఉండగా.. అతను రెండు స్థానాలు కోల్పోయాడు. భారత ఆల్‌రౌండర్లలో టాప్-10లో హార్దిక్ పాండ్యా ఏకైక ఆటగాడిగా ఉన్నాడు. హార్దిక్ 199 పాయింట్లతో ఏడో స్థానంలో, అక్షర్ పేటల్ 149 పాయింట్లతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు. మరోవైపు.. బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ జోస్ ఇంగ్లీష్ టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. 13 స్థానాలు ఎగబాకి 10వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అలాగే.. ట్రావిస్ హెడ్ స్థానం అలానే ఉండగా.. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

# తెలుగు మూవీతెరపై కరీనా ఎంట్రీ ?



సినీ పరిశ్రమలో దాదాపు 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు నటి కరీనా కపూర్ .కెరీర్ ఆరంభం నుంచి బాలీవుడ్‌లోనే ఉన్న ఆమె ప్రస్తుతం దక్షిణాది సినిమాల్లోనూ నటించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ కోసం సంతకం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఓ ప్రతిష్టాత్మక మూవీలో కరీనాకపూర్ భాగమయ్యారంటూ బీటౌన్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈనేపథ్యంలోనే ప్రభాస్ 'స్పిరిట్' , మహేశ్ బాబు, రాజమౌళి ప్రాజెక్టులు తెరపైకి వచ్చాయి. ఆ రెండు చిత్రాల్లో ఒక దాని కోసం ఆమె సైన్ చేశారని టాక్. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. సుమారు రూ.500 కోట్ల భారీ బ్జడెట్‌తో యాక్షన్ డ్రామాగా సిద్ధం కానుంది. ప్రభాస్ తొలిసారి పోలీస్ పాత్రలో అలరించనున్నారు. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టే అవకాశం ఉంది. 2026లో విడుదల కానుంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా కరీనాకపూర్ కనిపించనున్నారని.. విలన్‌గా ఆమె భర్త, నటుడు సైఫ్ అలీఖాన్ నటించనున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈమేరకు చర్చలు జరిగాయని సమాచారం. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా దీనిని సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఇది సెట్స్ పైకి వెళ్లనుంది. 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ చిత్రంలో కరీనాకపూర్ నటించనున్నారని.. ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. రాజమౌళి సినిమా కావడంతో కరీనా కూడా వెంటనే ఓకే చెప్పారని టాక్. ఈ వార్తలపై నటి టీమ్ నుంచి ఏ విధమైన స్పందన రాలేదు.




# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మ్యాడ్

సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం మ్యాడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని తెలిసిందే. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్‌లో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్‌గా కనిపిస్తూ..బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తిరిగొస్తున్నట్టు ఫస్ట్ లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్‌ను ఈనెల 20న విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. సీక్వెల్‌కు కూడా కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫస్ట్ పార్టులోశ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. మరి సీక్వెల్‌లో ఎవరెవరు సందడి చేయబోతున్నారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.

# పూనం కౌర్ ఆరోపణలపై ఫిలిం చాంబర్ స్పదంన

## నేరుగా లేదా..మెయల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచన

గత రెండు రోజులుగా జానీ మాస్టర్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జానీ మాస్టర్ మీద ఆరోపణలు రాగానే వివాదం తేలే వరకు అతన్ని డాన్సర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని ఫెడరేషన్‌ను ఆదేశించామని అన్నారు. తాజాగా.. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళల భద్రత విషయంలో టాలీవుడ్ మిగతా చిత్ర పరిశ్రమల కంటే ఎంతో ముందుందని, వర్క్ ప్లేస్ లో అమ్మాయిలకు వేధింపులు ఉంటే ఖచ్చితంగా ఎంత పెద్దవారినైనా మేము విచారిస్తాం అన్నారు. పూనమ్ కౌర్ కమిటీలో రిపోర్ట్ చేయకుండా.. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఉపయోగం లేదని, వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరికి ఎంత ఇన్ ఫ్లుయెన్స్ ఉన్నా.. కమిటీ విచారణ మాత్రం న్యాయబద్ధంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ తరపునుంచి గైడ్ లైన్స్ వస్తే కమిటీకి మరింత బలం చేకూరుతుందన్నారు. ఇదిలాఉండగా.. లైంగిక వేధింపులు ఎదుర్కొన్న వారు,ఎదుర్కొంటున్న వారు టీఎఫ్‌సీసీకి ఎనీ టైం ఫిర్యాదు చేయాలని ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసు వద్ద ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కంప్లైంట్ బాక్స్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డి.రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500096 చిరునామాకు పోస్టుద్వారా అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫోన్ నంబరు : 98499 72280కు ఫిర్యాదు ఇవ్వొచ్చని విజ్ఞప్తి చేసింది.



# దేవరలో ఆయుధపూజ సాంగ్

గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రానుండగా..




దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన ఫియర్ సాంగ్, చుట్టమల్లె పాటలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇక సినిమాకే హైలెట్‌గా నిలువబోయే ఆయుధ పూజ సాంగ్ లుక్ విడుదల చేశారు. ఈ ఆయుధ పూజ సాంగ్‌ను గురువారం ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. తారక్ దేవరగా ఆయుధాలతో పోరాటం నేపథ్యంలో పాట ఉండబోతున్నట్టు హింట్ ఇస్తున్నాడు కొరటాల శివ. దేవర ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న తారక్ టీం చెన్నైలో సందడి చేసింది. రిలీజ్ వరకు ఏదో ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్‌తో అభిమానులను ఫుల్ ఖుషీ చేయాలని తారక్ ఫిక్సయినట్టు అర్థమవుతోంది. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. దేవరలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. మలయాళ యాక్టర్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మేకింగ్‌లో హిస్టరీ.. స్టన్నింగ్‌గా ఉపేంద్ర యూఐ లుక్



తెలుగు ప్రేక్షకులకు ఇంట్రడక్షన్ అవసరం లేని కన్నడ స్టార్ యాక్టర్ ఉపేంద్ర . ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో 'యూఐ' సినిమా చేస్తున్నాడని తెలిసిందే. మనోహరన్-శ్రీకాంత్ కేపి సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన సౌండ్ ఆఫ్ యూఐ సినిమా ఎలాంటి థీమ్‌తో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు.ఉపేంద్ర అశ్వంపై యుద్ధవీరుడిలా కనిపిస్తున్న లుక్ గూస్ బంప్స్ తెప్పిస్తూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తోంది. నిబంధనలను నిర్వచిస్తూ ఓ వెలుగు వెలిగిన రియల్ స్టార్ ఉపేంద్రకు హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు. మేకింగ్‌లో హిస్టరీ. సినిమాను మరోసారి పునర్నిర్వచించేందుకు ఉపేంద్ర ఈ అక్టోబర్‌లో కీర్తి మార్గంలో రాబోతున్నాడంటూ ట్వీట్ చేశారు మేకర్స్. పాన్ ఇండియా బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. బర్త్ డే సందర్భంగా సాయంత్రం 5:04 గంటలకు యూఐ మేకింగ్ వీడియోను విడుదల చేయనున్నట్టు కూడా ప్రకటించారు. ఈ చిత్రంలో రీష్మా నానయ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీకి కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని ఉపేంద్ర టీం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనుంది. యూఐ అనౌన్స్‌మెంట్ వీడియో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ మూవీని లహరి ఫిలిమ్స్, వీనస్ ఎంటర్‌టైనర్స్ సంయుక్త నిర్మాణంలో తెరకెక్కిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**